
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 04,మార్చి 2025 16 పేజీలు

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం



16లో...

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్‌రెడ్డి విజయం

- అలుగుబెల్లి నర్సిరెడ్డి పై విజయం
- రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపు
- ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి
- సంబరాల్లో పిఆర్టియు నాయకులు

2లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా సాగింది. వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు.





# మత్స్యావతారంలో యాదాద్రీశుడు



## అత్యంత వైభవంగా కొనసాగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు.

యాదగిరిగుట్ట మార్చి 3 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం మూడోరోజు ఉదయం 9 గంటలకు స్వామివారు మత్స్యావతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు స్వామివారి అలంకార సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించారు . మత్స్యావతార విశిష్ఠత :లోక కళ్యాణార్థము స్వామివారు అవతరించిన అవతారములలో మొదటిది మత్స్యావతారము. కావున బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామి వారిని మత్స్యనారసింహునిగా అలంకరించి ఆలయ తిరువీధులలో ఉత్సవ సేవ నిర్వహిస్తారు.

2లో...






# కదిలిస్తే కన్నీళ్ళే

3లో...

- కర్షకులకు తప్పని సాగునీటి గోస
- పాతాళానికి పడిపోయిన భూగర్భ జలాలు
- ఎండిపోతున్న బోరు బావులు
- నెర్రెలు బారి ఎండిపోతున్న వరి చేలు
- మూగజీవాలకు మేతగా మారిన పచ్చని పొలాలు

గుండాల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

గుండాల మండలంలోని వ్యవసాయ రైతాంగం చేతికందొచ్చే పంటలో సాగు నీరు లేక పచ్చటి వరి చేలన్ని బీటలువారి ఎండిపోతున్నాయి భూగర్భ జలాలు పాతాళానికి అడుగంటిపోవడంతో బురు బావులు ,వ్యవసాయబావులు నీళ్ళు లేక వెలవెలబోతున్నాయి.



## చివరి ఆయుకట్టు వరకు సాగు నీరు

2లో..

- చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు
- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
- రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
- యాసంగి సాగు నీటి సరఫరా గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

భువనగిరి ,మార్చి 3 ప్రభాతవార్త



# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

పరీక్షలకు హాజరుకానున్న 16,948 మంది విద్యార్థులు

జిల్లాలో 32 పరీక్షా కేంద్రాలు

- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- నిమిషం ఆలస్యమైన అనుమతి లేదు
- కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు స్క్వాడ్ బృందాల ఏర్పాటు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

2లో...





# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈనెల ఐదు నుంచి 21 వరకుపరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. జిల్లాలో 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 12 ప్రభుత్వ కళాశాలలో 20 ప్రైవేటు కళాశాలలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో 16948 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. జిల్లాలో 74 కళాశాలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 6677 , ద్వితీయ సంవత్సరం 6666 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారు. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి ప్రథమ సంవత్సరం విద్యార్థులు 1952 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1642 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షలను పర్యవేక్షించేందుకు జిల్లాలో మూడు రూట్లు ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్, సెట్టింగ్స్ స్క్వాడ్ బృందాలను నియమించారు. కృష్ణ పత్రాలకు సంబంధించి ఏ, బి , సి సెట్లు పోలీస్ స్టేషన్కు చేరాయి. పోలీస్ స్టేషన్లో ప్రశ్న పత్రాలు బండిల్స్ ను భద్రపరిచారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు జరుగుతుంది. నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరు. పరీక్షల నిర్వహణ సమయంలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేస్తారు. విద్యార్థులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన మీదట కేంద్రాల్లోకి అనుమతిస్తారు. కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించారు. తాగునీరు విద్యుత్తు మూత్రశాలలు ఫ్యాన్లు సౌకర్యం కల్పించారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటారు. హాల్ టికెట్లు ఇంటర్ బోర్డు వెబ్సైట్లో అందుబాటులో ఉంచారు. నేరుగా విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు. నేరుగా హాల్ టికెట్లతో విద్యార్థులు పరీక్షకు హాజరు కావచ్చు. హాల్ టికెట్లు జారీ చేసే విషయంలో ప్రైవేటు కళాశాల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఒత్తిడికి గురి కావద్దని అధికారులు లెక్చరర్లు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిఘా నీడలో పరీక్షలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రయోగ పరీక్షలు కూడా సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించిన సంగతి తెలిసిందే. థియరీ పరీక్షలు కూడా కెమెరాల పరిరక్షణలో జరగనున్నాయి. ఒక్కొక్క పరీక్షా కేంద్రంలో ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్ ఇంటర్ బోర్డు నుండి సీసీ కెమెరాలు ద్వారా థియరీ పరీక్షలను అధికారులు పర్యవేక్షించనున్నారు. ప్రశ్నాపత్రాలు కూడా సీసీ కెమెరాలు ముందే ఓపెన్ చేయాల్సి ఉంటుంది. పరీక్ష ముగిసేంతవరకు సీసీ కెమెరాలు పనిచేసేలా అధికారులు పర్యవేక్షించనున్నారు. చీఫ్ సూపర్ ఇండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు నియామకం పూర్తయింది. శిక్షణ కూడా ఇచ్చారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. 850 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. నేడు ఇన్విజిలేటర్ల సమావేశం ఆయా కేంద్రాల్లో నిర్వహించి పరీక్షల నిర్వహణకు సంబంధించి సూచనలు సలహాలు ఇవ్వనున్నారు. మాస్ కాఫీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు జాగ్రత్త పడాలని సూచిస్తారు. ఇంటర్ బోర్డు నుండి అధికారులు సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణ చేయనున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ పరీక్షల నిర్వహణపై దృష్టి సారించారు. ఇది ఇలా ఉండగా క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ హాల్ టికెట్లను ప్రవేశపెట్టారు. ఈ కోడును చరవాణిలో స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం అడ్రెస్ తో పాటు లొకేషన్ చిత్రాలు అందుబాటులోకి వస్తాయి. ఉన్నచోట నుంచి కేంద్రానికి ఎంత సమయంలో చేరుకోవచ్చు తెలుస్తుంది. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. మొబైల్స్ చేతి గడియారాలు అనుమతించమని అధికారులు తెలిపారు. క్యాలిక్యులేటర్స్ ను కూడా అనుమతించరు. ఈసారి ఇంటర్ పరీక్షలు మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు.

# మత్స్యావతారంలో దర్శనమిచ్చిన యాదాద్రి షుడు..

*యాదగిరిగుట్ట మార్చి 3 ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం మూడోరోజు ఉదయం 9 గంటలకు స్వామివారు మత్స్య వతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు స్వామివారి అలంకార సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించారు . మత్స్యావతార విశిష్ఠత :లోక కళ్యాణార్థము స్వామివారు అవతరించిన అవతారములలో మొదటిది మత్స్యావతారము. కావున బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామి వారిని మత్స్యనారసింహునిగా అలంకరించి ఆలయ తిరువీధులలో ఉత్సవ సేవ నిర్వహిస్తారు. సోమకాసురుడు అనే రాక్ష సుడు బ్రహ్మదేవుడి నుండి వేదాలను అపహరించి సప్తసముద్రాల అడుగున దాగి ఉన్నప్పుడు.. లోకరక్షనార్థం శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చి వేద పరిరక్షణ, శిష్ట పరిరక్షణ చేశాడని అర్చకులు భక్తులకు ప్రవచించారు. సాయంకాల కార్యక్రమములు :సాయంకాలము స్వామి వారూ శేషవాహన సేవ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ అలంకార సేవను ఆలయ తిరుమాఢ వీధులలో అత్యంత వైభవంగా ఊరేగింపు సేవ నిర్వహించారు శేషవాహన శేవ ప్రత్యేకత :బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామి వారు శేషవాహనారూఢుడై తిరు వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు శేషుడు శయ్యగా, గొడుగుగా, సింహాసనముగా, పాదుకగా, రత్నదీపమైన వస్త్రముగా, వాహనముగా పలు విధములైన సేవలు అందిస్తూ తన దాస్య భక్తితో స్వామి వారి సేవలో తరిస్తాడు. శేషశాయి అయిన స్వామి వారు జీవాత్మ, పరమాత్మల అవినాభావ ఐక్యతకు ప్రతీక. అరిషడ్వర్గాలనే పడగలతో సర్ప సమాన శరీరంతో ఉన్న జీవుడితో శయనించి వెలిగే ఆత్మనే దైవం. విషజ్వాల లాంటి దుర్గుణాల్ని ప్రకటితం చేసే అరిషడ్వర్గాల్ని అంతరింపచేసుకుంటే తప్ప, పన్నగపు తెరను పైకి ఎత్తితే తప్ప అంతర్వర్తి అయిన పరమాత్మ స్వరూప దర్శనం కాదని ఈ వాహన శేవ అంతరార్థం.ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.



# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు ..

*భువనగిరి ,మార్చి 3 ప్రభాతవార్త*

చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం ఆమె యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కాగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎలక్ట్రిసిటీ, వ్యవసాయ, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా శ్రీపాల్ రెడ్డి విజయం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా సాగింది. వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ, టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 24135 ఓట్లుకు గాను 23641 ఓట్లు చెల్లినవిగా అధికారులు గుర్తించారు. దాదాపు 494 ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ ఫిగర్ 11821 ఉండగా... మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్లను కలుపుకుని శ్రీపాల్ రెడ్డికి 6165 ఓట్లు రాగా నర్సిరెడ్డికి 4946 ఓట్లు వచ్చాయి. గెలుపుకు కావల్సింది 11822 ఓట్లు కావడంతో 5657 ఓట్ల దూరంలో శ్రీపాల్ రెడ్డి నిలిచిపోయారు. ఈ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 19 మంది బరిలో ఉండగా 17 మందిని ఎలిమినేట్ చేశారు. రెండో స్థానంలో నిలిచిన సిట్టింగ్ ఎమ్మెల్సీ, టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డికి 8448 ఓట్లు, పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి 11099 ఓట్లు వచ్చాయి. దీంతో సమీప ప్రత్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిపై పింగళి శ్రీపాల్ రెడ్డి 2651 ఓట్లతో గెలుపొందారు. పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించినట్లు ఆర్వో, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారికంగా ప్రకటించింది. ఎన్నిక నియామక పత్రాన్ని అందజేశారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ రాత్రి 10 గంటల వరకు సుమారు 14గంటలు కొనసాగింది. మొత్తం 18 రౌండ్లలో కొనసాగిన లెక్కింపు పూర్తయింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో దాదాపు 250 మంది సిబ్బంది, మూడు షిఫ్టులలో పాల్గొన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను పోలీసులు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు 530 మంది పోలీసు సిబ్బంది, సీఐలు, ఎస్ఐ, ఎస్పీ శరత్ చంద్ర, అడిషనల్ ఎస్పీ మోనిక, డీఎస్పీ శివరాం రెడ్డిలు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరికి గెలుపుకోటా ఓట్లు రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. ఎలిమినేటెడ్ లో భాగంగా మొదటి అభ్యర్థి చలిక చంద్రశేఖర్ 1ఓటు, రెండో అభ్యర్థి కంటె సాయన్న 4ఓట్లు, మూడో అభ్యర్థి బంక రాజు 7ఓట్లు, నాలుగో అభ్యర్థి పురుషోత్తం రెడ్డి తలకొల 11ఓట్లు, ఐదో అభ్యర్థి లింగిడి వెంకటేశ్వర్లు 17 ఓట్లు, ఆరో అభ్యర్థి అర్వ స్వాతి 19ఓట్లు, ఏడో అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల 24, ఎనిమిదో అభ్యర్థి జంగిటి కైలాసం 26, తొమ్మిదో అభ్యర్థి తాటికొండ వెంకట్ రాజయ్య 36 ఓట్లు, పదో అభ్యర్థి చంద్రమోహన్ ఏలే 100, పదకొండవ అభ్యర్థి జె. శంకర్ 114, పన్నెండవ అభ్యర్థి దామెర బాబురావు 128, పదమూడో అభ్యర్థి డాక్టర్ కొలిపాల వెంకటస్వామి 422, 14వ అభ్యర్థి ఎస్ సుందర్ రాజ్ 2141 ఓట్లు, 15వ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి 2645 ఓట్లు, 16వ అభ్యర్థిగా పూల రవీందర్ 3992 ఓట్లు, 17వ అభ్యర్థిగా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి 6034 ఓట్లు సాధించారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థులలో సిట్టింగ్ ఎమ్మెల్సీ, టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి 8448 ఓట్లు, పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి 11099 ఓట్లు వచ్చాయి. దీంతో అలుగుబెల్లి నర్సిరెడ్డిపై పింగిలి శ్రీపాల్ రెడ్డి 2651 ఓట్లతో గెలుపొందారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని అంగీకరిస్తున్నానని తెలిపారు. గెలిచిన అభ్యర్థి ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడాలని సూచించారు. ఓడిపోయినందుకు తనకు బాధలేదని, ఉపాధ్యాయులు తనను రెండో సారి గెలిపించాలని అనుకోలేదేమోనని వెల్లడించారు.. విస్తృతంగా ప్రచారం నిర్వహించినా కూడా ఎందుకు ఓడిపోయానో ఉపాధ్యాయులకు తెలుసని పేర్కొన్నారు.ఈవిజయం ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆత్మగౌరవానికి సంకేతంఈవిజయం ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆత్మ గౌరవానికి సంకేతం అని పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పాఠశాల, ఉన్నత విద్య కోసం కృషి చేస్తానని, దేశంలోనే మోడల్ గా తెలంగాణా రాష్ట్రాన్ని నిలుపుతామన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఓటు వేసిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# టిప్పుసుల్తాన్ వారసుడినని కోట్లరూపాయలకు టోకరా..!

## - నమ్మించి మోసంచేసిన కెకె హాస్పటల్ వైద్యుడు

## - ట్రస్టు చైర్మన్ అని, ఉద్యోగాలు ఇప్పిస్తానని ఘరానమోసం

## - పోలీసుల అరెస్టుతో వెలుగుచూసిన వైనం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తాను టిప్పుసుల్తాన్ వారసుడనని, ట్రస్టు చైర్మన్ అని చెప్పడం, ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న కెకె హాస్పటల్ వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ (42)పై బాధితుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వసీం అక్తర్ చేసిన ఫిర్యాదుమేరకు పోలీసులు సోమవారం అరెస్ట్‌చేసినట్లు సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపారు. సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు... తమిళనాడులోని తేని జిల్లా కుంభం స్వస్థలమైన జనగామలోని కెకె హాస్పటల్ వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ రష్యాలో 2010లో ఎంబీబీఎస్ పూర్తిచేసి అనంతరం సంగారెడ్డి జిల్లాలో ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీలో సీఎంఒగా పనిచేశారని, ఆతరువాత కరీంనగర్‌లో దేవిశెట్టి ఆస్పత్రిలో, హుస్నాబాద్‌లో రాజా హాస్పటల్‌లోపని చేశారని అనంతరం జనగామ పట్టణంలోని హన్మకొండ రోడ్‌లో 2020సంవత్సరంలో తన భార్య పేరుమీద కె.కె.హాస్పటల్ (కరీమా ఖాతూన్) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో తన ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వెళ్లే వారిని తాను టిప్పుసుల్తాన్ వారసుడినని, మెమోరియల్ ట్రస్టు చైర్మన్ అని పరిచయం చేసుకొనేవాడని, తనకు రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించేవాడని, ఈ క్రమంలోనే జనగామకు చెందిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎండి.వసీం అక్తర్‌కు తన వివరాలు చెప్పి టిప్పుసుల్తాన్ మెమోరియల్ ట్రస్టుకు కర్నాటక ప్రభుత్వం నుంచి 700కోట్ల రూపాయలు వస్తున్నాయని అతని వద్ద ఉన్న డీడీని చూపించాడని, ఈ డబ్బులకు సంబంధించి జీఎస్‌టీ టాక్స్ కడితే 700కోట్ల రూపాయలు వసానతయని చెప్పి ఆ డబ్బులతో జనగామలో మెడికల్ కళాశాల కడుతానని, దానికి సంబంధించిన బిల్డింగ్‌కు ఎలక్ట్రికల్ కాంట్రాక్టు మీకే ఇప్పిస్తానని నమ్మించి వసీం అక్తర్ వద్ద నుంచి రూ.1.17కోట్లు నెలరోజుల్లో తిరిగి ఇస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. అదేవిధంగా 2021లో తనకు రాజకీయ పలుకుబడి ఉందని ఇఎస్ఐ హాస్పటల్ హైదరాబాద్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఉద్యోగాల పేరిట మేకల అనంద్‌కుమార్ వద్దనుంచి రూ.3.75లక్షలు, గాదెపాక రాజ్‌కుమార్‌నుంచి రూ.5.50లక్షలు, పిపిరే సిద్ధార్థ నుంచి రూ.5.50లక్షలు మొత్తం రూ.14.75లక్షలు మోసం చేశారని, అలాగే 2023సంవత్సరంలో జనగామ పట్టణానికి చెందిన మారబోయిన పాండు అనే వ్యక్తికి తన ఆస్పత్రిలోఉన్న ఎక్స్‌రే మిషన్, పది బెడ్స్, కంప్యూటర్, ఇతర మెడికల్‌కు సంబంధించి పరికరాలు ఇస్తానని నమ్మించి రూ.5లక్షలు తీసుకొని ఇవ్వలేదన్నారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన ఎస్‌వీఎస్ చారి (ఆచార్య) ఆడిటర్ వద్దనుంచి రూ.1.70కోట్లు తీసుకున్నాడని, హైదరాబాద్‌కు చెందిన ఎ.రాజు అనే వ్యక్తి వద్దనుంచి రూ.50లక్షలు తీసుకున్నట్లు, 2014లో కరీంనగర్‌కు చెందిన సిహెచ్ అనిల్ వద్దనుంచి రూ.2కోట్లు తీసుకున్నాడని నిందితుడు విచారణలో వెల్లడించారన్నారు. కాగా, డబ్బులు ఇచ్చిన వారు అడిగినప్పుడు తనకు తానుగా మేసేజ్ సృష్టించుకొని తాను ఒక ఫోన్‌నుంచి తన ఫోన్‌కు తన అకౌంట్స్‌లో డబ్బులు పడినట్లుగా అడిగినవారికి చూపించి నమ్మించేవాడని తెలిపారు. తన బ్యాంక్ చెక్‌లను బ్యాంక్‌లో డిపాజిట్ చేసి డబ్బులు పడుతున్నాయని ఒక రిసిప్ట్ చూపిస్తూ అందరిని నమ్మించి మొత్తం రూ.5కోట్ల 56లక్షల 75వేల రూపాయలు మోసం చేసిన కెకె ఆస్పత్రి వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ ఎనిమిదినెలల క్రితం పారిపోయాడన్నారు. ఈవిషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు అయినట్లు తెలిపారు. కాగా, నమ్మదగిన సమాచారం మేరకు కెకె ఆస్పత్రి వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ ఆస్పత్రికి వచ్చాడన్న విషయం తెలుసుకొని డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచనల మేరకు ఏసీపీ చేతన్ నితిన్ పండరి పర్యవేక్షణలో సీఐ పి.దామోదర్‌రెడ్డి ఎస్ఐ భరత్ తోపాటు సిబ్బందితో కలిసి నిందితుడిని పట్టుకుని విచారించగా చేసిన నేరాలు ఒప్పుకున్నట్లు తెలియచేయగా పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఘరానా మోసానికి పాల్పడి కోట్లరూపాయలు నమ్మించి మోసం చేసిన నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ భరత్, కానిస్టేబుళ్లు జి.రమేష్, బి.కరుణాకర్, పులి అరవింద్‌లను వరంగల్ సీపీ అభినందించినట్లు తెలిపారు.

# కదిలిస్తే కన్నీళ్ళే

## కర్షకులకు తప్పని సాగునీటి గోస

## పాతాళానికి పడిపోయిన భూగర్భ జలాలు

## ఎండిపోతున్న బోరు బావులు

## నెర్రెలు బారి ఎండిపోతున్న వరి చేలు

## మూగజీవాలకు మేతగా మారిన పచ్చని పొలాలు

*గుండాల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

గుండాల మండలంలోని వ్యవసాయ రైతాంగం చేతికందొచ్చే పంటలో సాగు నీరు లేక పచ్చటి వరి చేలన్నీ బీటలువారి ఎండిపోతున్నాయి భూగర్భ జలాలు పాతాళానికి అడుగంటిపోవడంతో బురుబావులు ,వ్యవసాయబావులు నీళ్ళు లేక వెలవెలబోతున్నాయి. గుండాల మండలంలో అత్యధిక గ్రామాలు వ్యవసాయ రంగం చెరువుల,కుంటలపై ఆదారపడి పంటలు సేద్యం చేశారు. తలాపునే ఉన్న నవాబుపేట రిజర్వాయర్‌పై గంపెడు ఆశలు పెంచుకుని గుండా మండలం రైతులు యాసంగి పంటలను సేద్యం చేశారు.సాగు నీరు ప్రవహించకపోవడంతో నవాబుపేట రిజర్వాయర్ కాలువలో నీళ్ళు పారక గడ్డి మొలిచాయి, దీంతో చెరువులు ,కుంటలు నీళ్ళులేక వెలవెలబోతున్నాయి.దీంతో మండలంలోని బుజ్జిబావి, కోమ్మాయిపల్లి,వెల్మజాల,బ్రాహ్మణపల్లి,రామారం,సీతారంపురం,మరిమడిగ, మాసానపల్లి,రామారం,గంగాపురం,నూనెగుడెం,గుండాల,తుర్కలాశాపురం,వ స్తాకొండూరు,బండతొత్తపెల్లి,పెద్దపడిశాల తదితర గ్రామాల వ్యవసాయ రైతులు సాగునీరు లేక పచ్చని పంటపొలాలన్ని చేతికందొచ్చే దశలో నెర్రెలు వారి ఎండిపోతున్నాయి, కంటికిరెప్పలా కాపాడుకుంటూ వచ్చిన పచ్చని పంటపోలాలు కళ్ళఎదుటనే ఎండి పోతుండడంతో బక్కచిక్కిన బక్క రైతు కుటుంబాలు బోరుల విలపిస్తున్నారు.తుర్కలాశాపురం,గుండాల,మరిమడిగ గ్రామాల్లో ఎక్కడ చూసిన ఎండిపోయిన పొలాలను మూగజీవాలను మెత కోసం మేపుతున్న దశ్యాలే దర్శనమిస్తున్నాయి, తలాపునే ఉన్న నవాబుపేట రిజర్వాయర్‌లో సాగునీటి జలాలు నిలువ ఉన్నప్పటికి సంబందిత అదికారులు నిర్లక్ష్యం చూపుతుండడంతో చెమట చుక్క అలుగు దాటడం లేదు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పరిస్తితి చేయి దాటిపోకముందే ప్రత్యేక చొరవచూపి నీళ్ళులేక ఎండిపోతేన్న పచ్చని పంటపొలాలకు రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి నీటిని విడుదల చేయించి ఆదుకోవాలని గుండాల మండల వ్యవసాయ రైతాంగం వేడుకుంటున్నారు

# నీట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలి

## - పరీక్ష నిర్వహణకు కేంద్రాలను గుర్తించండి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మే 4న జరిగే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 కి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు.నీట్ 2025 నిర్వహణ కోసం పరీక్షకేంద్రాల ఎంపికపైన, అలాగే అందులో ఉండాలిసిన సౌకర్యాల గురించి సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4న జరిగే నీట్ పరీక్షకోసం జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ముందుగా కనీసం 20 గదులు ఉండే ప్రభుత్వ పాఠశాలలను గాని, కళాశాలలను గాని ఎంపిక చేయాలని డిఈఓ. రమేష్‌కు సూచించారు.మొత్తం 4కేంద్రాలు అవసరమని, విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువుగా ఉండే ఫర్నిచర్, వెంటిలేషన్, తాగునీరు, సీసీటీవీలు, వికలాంగ అభ్యర్థులు వచ్చేందుకు ఇబ్బంది లేనటువంటి సరైన సదుపాయాలుగల 4కేంద్రాలను గుర్తించి క్షేత్ర స్థాయిలో కూడా పరిశీలించి వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏ.ఓ మన్సుర్, డిఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యాలయం సందర్శించిన డీసీపీ

*పాలకుర్తి, మార్చి3 ప్రభాతవార్త :*

వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పాలకుర్తి ఎగ్జామ్ సెంటర్‌ను సందర్శించారు. ప్రిన్సిపాల్ తో ఎగ్జామ్ కు సంబంధించి భద్రతాపరమైన చర్యలు అన్ని తీసుకోవాలని సూచనలు చేశారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# టెన్త్ ప్రీ ఫైనల్ పరీక్షల షెడ్యూల్ మార్పులపై డీఈఓకు వినతి

*జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :*

ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల షెడ్యూల్ మార్పులపై డీఈఓ అదనపు అధికారికి సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ మాట్లాడుతూ పదవ తరగతి ప్రీఫైనల్ పరీక్ష వేళల మార్పులను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఓవైపు ఎండలు బగ్గమంటుంటే విద్యార్థుల తల్లిదండ్రులు ఒంటిపూట బడులు ప్రారంభిస్తే బాగుండునని అంటుంటే రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు మండుటెండలో మిట్ట మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో పరీక్షలు నిర్వహించడం ఎంతవరకు సరైన నిర్ణయం అన్నారు. వెంటనే రాష్ట్ర విద్యాశాఖ దీనిపై చర్చించి పరీక్షల షెడ్యూల్ టైమింగ్స్ మార్చాలని అన్నారు. లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన రాబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, ఉమర్, సాయి, దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.



# సాగునీరు అందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం

## - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*జనగామ రూరల్, మార్చి3 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజు పంటలు ఎండిపోలేదని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లారాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన గుత్తి రాములు-మల్లమ్మ దంపతులకు చెందిన 10ఎకరాలు, గానుగు పహాడు గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ కు చెందిన 5ఎకరాలు ఎండిపోయిన వరి పొలాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఒక్కగంట కరెంట్ పోలేదని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ వందరోజుల పాలనలోనే రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంకు పాలనపై అవగాహన లేక ప్రాజెక్టుల ద్వారా నీళ్లు అందించ లేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట పొలాలకు నీరందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.



## కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




*కోదాడ మార్చి 3, ప్రభాతవార్త:*

గ్రామసభల్లో కౌలు రైతులను గుర్తించి భూమి ఉన్న రైతులతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మా అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో కౌలు రైతుల సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించకపోవడంతో ప్రభుత్వ అందించిన బోనస్ డబ్బులు కౌలు రైతులకు దక్కలేదని, ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. కౌలు రైతులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని వారి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమిస్తామన్నారు. మార్చి 10న దేశవ్యాప్తంగా జరిగే ధర్నా కార్యక్రమానికి కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొల్లు ప్రసాద్, జక్కుల రామారావు, బానోతు నెహ్రూ, బండమీది వెంకన్న, బెజవాడ వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటయ్య, కంబాల శ్రీనివాస్, పాపిరెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

### - విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణ

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 3 - ప్రభాతవార్త:*

ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ... ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో భాగంగా వివిధ రకాల రిపోర్టులు ఉంటాయని, అవి ప్రస్తుత యాప్ లో ఒకేసారి జనరేట్ అయ్యే విధంగా లేవని, నెలవారి సంగ్రహక రిపోర్టు ఆధారంగా బిల్లులు వాటికవే జనరేట్ అయ్యే విధంగా ప్రత్యేక ప్యాకేజీ మధ్యాహ్న భోజన పథకం యాప్ ను మెరుగుపరచాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం యాప్ ద్వారా రోజు వారి కచ్చితంగా హాజరు పాఠశాల స్థాయిలో ఆన్లైన్ లో ఇవ్వవలసి ఉన్నందున దానికి ఆయా పాఠశాలల ఏఎంలు యాప్ లో విద్యార్థులకు ఖచ్చితమైన హాజరు వివరాలను నమోదు చేయాలని దానిని నెలవారి రిపోర్ట్ ను ఎంఈఓ ఆన్లైన్ లో ధ్రువీకరించడం ద్వారా మధ్యాహ్నం భోజన పథకం బిల్లులు ఆన్లైన్లోనే జనరేట్ అయ్యేలా యాప్ ను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. దానికి గాను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సంతృప్తి వ్యక్తం పరిచి యాప్ రూపొందించే దిశలో కృషి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్, ఎఫ్ఓ శ్రీనివాసరావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

*మునగాల మార్చి 3 ప్రభాతవార్త*

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు 4 న మంగళవారం తాడువాయి, వెంకటరాంపురం గ్రామాల కు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు ఏ ఈ వికాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య విద్యుత్ అంతరాయం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు

## మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎంఇఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నెమ్మాది ఉపేందర్

*మునగాల మార్చి 3 ప్రభాతవా ర్త*



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (లీళిశీ) అనుబంధ ఉద్యోగ సంఘం అయిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు గా సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, తాడ్వాయి కి చెందిన డాక్టర్.నెమ్మాది. ఉపేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని ఐ బి ఎస్ సెమినార్ హాల్ నందు జిల్లా నూతన కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు హాజరైనట్లు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. నెమ్మాది ఉపేందర్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో,శీది ల తితీదిదీ వర్గీకరణ సాధించటం తో పాటు దళిత, గిరిజన, బడుగు, బలహీన, వెనుక బడిన వర్గాల బహుజన సమాజ శ్రేయస్సు కై జరిగే ఉద్యమాలు తనవంతుగా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో అన్న వితరణ



*మునగాల మార్చి 3 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వృద్ధులకు అన్న వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరంగా ఉందన్నారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు కనీసం ఒకరోజైనా వారి కడుపు నింపటం పరిపాటిగా మారిందని. ఇలాంటి కార్యక్రమాలు ఆశ్రమంలో నిర్వహించుకోవడం మానసిక ప్రశాంతత లభిస్తుందని. గత కొంతకాలంగా ఇలాంటి కార్యక్రమాల సందర్భంగా వారితో కలిసి పంచుకోవడం వారి కళ్ళల్లో ఆనందం చూడటం వారి దీవెనలు పొందడం చాలా సంతృప్తి ని ఇస్తుందన్నారు. మానవసేవే మాధవసేవ అన్నదానిని సార్ధకత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్. గోపి ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతి పరురాలు మృతి

*మునగాల మార్చి 3 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన సిపిఐ ఎం సానుభూతి పరురాలు అలుగూరి



వరల క్ష్మి(78) అనారోగ్యం తో సోమవారం మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు దేవరం వెంకటరెడ్డి ఆమె భౌతికాయాన్ని సంద ర్శించి పార్టీ జండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ మృతురాలు వరలక్ష్మి కుటుంబానికి పోరాటాల చరిత్ర కలిగి వుందని కొనియాడారు.ఆమె మామ అలుగూరి వీరనారా యణ పేదల పక్షాన నిరంతరం పనిచేశారని తెలిపారు.నాటి జమిందారి వ్యతిరేక పోరాటం లో పాల్గొని అనేక నిర్బంధాలకు గురైయ్యా రని గుర్తుచేశారు.నాటి నుంచి నేటి వరకు వారి కుటుంబం పార్టీకి అంకితమై పని చేస్తున్నారని తెలిపారు.అలుగూరి కుటుంబం చివరి వరకు కరుడు కట్టిన కమ్యూనీ ష్టులుగా నిలిచి మంచి పేరు ను సంపాదించుకున్నారని గుర్తు చేశారు.వరలక్ష్మీ మృతి పార్టీ ప్రజా సంఘాలకు తీరని లోటని ఆవేద న వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు కిన్నెర వెంకన్న,గడ్డం వినోద్,మహిళా సంఘం నాయకురాలు వుప్పుల.పిచ్చమ్మ, మృతురాలి కుమారులు అలుగూరి నారాయణ, అలుగూరి హరినాద్ బాబు,అలుగూరి గిరిబాబు,అల్లుడు మహేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు




## ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రకాష్

*నడిగూడెం, మార్చి3, ప్రభాతవార్త:*



సూర్యాపేట జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య నూతన కార్యవర్గ సమావేశంలో నడిగూడెం గ్రామానికి చెందిన పాత కోట్ల ప్రకాష్ ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎం ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేందర్ ప్రసాద్ జాతీయ కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు రాష్ట్ర కోశాధికారి చింత చాన్ విల్సన్ తన ఎన్నికకు ఎంతగానో సహకరించాల న్నారు. జిల్లాలో మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సంఘాన్ని బలోపేతం చేస్తానని ప్రకాష్ అన్నారు. ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

*నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త:*

మండలంలోని వేణుగోపాలపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయం సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా తయారైంది. సిమెంట్ గు నలు పెట్టి దానిపై ట్రాన్స్ఫార్మర్రు బిగించారు. గు నలు దెబ్బతిన్నాయి. దీంతో ట్రాన్స్ఫార్మర్ కొంతమేరకు వంగింది. ప్రమాదకరంగా తయారయింది. ప్రమాదము చోటు చేసుకోక ముందే అధికారులు స్పందించి దిమ్మె నిర్మాణం చేపట్టి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆన్ లైన్ లో ఫిర్యాదులకు అవకాశం

*నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తులు చేసుకున్న వారు ప్రస్తుతము ఏ స్థితిలో ఉన్నాయో తెలుసుకునేందుకుగాను ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వము ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా అవకాశం కల్పించింది. ఇందిరమ్మ గృహాల పథకానికి ఎంపికైన లబ్ధిదారులతోపాటు పథకానికి సంబంధించి ప్రజలు ఫిర్యాదులు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 గృహాలు ప్రభుత్వము మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ప్రజా పాలన లో దరఖాస్తులు చేసుకోగా విచారణ కూడా చేశారు. లబ్ధిదారులను ఎంపిక చేశారు. గ్రామ సభల్లో అర్హుల పేర్లను చదివి వినిపించారు. గృహాలు రానివారు తిరిగి దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుతం దరఖాస్తులు ఏ స్థితిలో ఉన్నాయో తెలియక ఎంతోమంది మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గ్రామ పంచాయతీ తీ కార్యదర్శులను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము దరఖాస్తుల స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రత్యేక వెబ్సైటు ఏర్పాటు చేసి ఫిర్యాదులు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఇందిరమ్మ గృహాల తెలంగాణ జీవో గౌట్ ఇన్ వెబ్సైట్ను ఓపెన్ చేసి ఆధార్ నెంబరు నమోదు చేయాలి. ఈ క్రమంలో స్క్రీన్ పై దరఖాస్తు స్థితిగతి కనిపిస్తుంది. సెల్ ఫోన్ నెంబరు నమోదు చేయగానే ఓటిపి వస్తుంది. ఆ తర్వాత పేరు ఇతర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. వెంటనే ఫిర్యాదుల కేటగిరి ఆప్షన్ కనిపిస్తుంది. ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు ఉపయోగించుకోవచ్చు.

## ఇంటర్ ఐ పవర్ కమిటీ సభ్యురాలుగా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్

*కారేపల్లి మార్చి03 ప్రభాతవార్త*



ఇంటర్ పరీక్షల పర్యవేక్ష ణకు గాను జిల్లాలో ఏర్పాటుచేసిన ఐపవర్ కమిటీకి కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి ని సభ్యురాలుగా నియమించారు జిల్లావ్యాప్తంగా మార్చి ఐదో తారీకు నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆధ్వర్యంలో కమిటీని నియమించారు.ఈ కమిటీకి కారేపల్లి ప్రభుత్వ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ ని నియమించారు.కాగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలకు అనుసరించాల్సిన విధి విధానాలను నిర్ణయించడానికి,ఈ హైపవర్ కమిటీ ప్రభుత్వానికి తగు సూచనలు సలహాలను అందిస్తుందనీ అన్నారు.

# రైతులు, ప్రజలు ఆత్మస్థైర్యంతో ఉండాలి

*తుర్కపల్లి ,మార్చ్ 3 ప్రభాత వా ం*



రైతులు, ప్రజలు ఆత్మస్థైర్యంతో ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు మంద రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రయ్య మృతి చెందడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రైతులు, ప్రజలు ఆత్మహత్యలతో సమస్య పరిష్కారం కాదని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి దేవరుప్పల ఐలయ్య ,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు రామగొని వెంకటేష్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, నాయకులు కరుణాకర్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, వంగ నారం రెడ్డి, వీరంతల గోవింద చారి, అలకుంట్ల ప్రవీణ్, రామగోని మహేష్, బేతాళ శివ, చేవర్తి నరసింహులు, బరిగే వీరయ్య, కొంతం కృష్ణ, శ్రవణ్ కుమార్, చీకోటి కృష్ణ, బాబుపేట వెంకటేష్, కానుగంటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# రోజురోజుకు పెరుగుతున్న ఎండిన పంట పొలాలు

**కరువు మండలంగా ప్రకటించి సాగునీరిందించాలని జేఏసీ డిమాండ్**

*రాజాపేట, మార్చి 3 ప్రభాతవా*



బోర్లపై, వర్షాలపై ఆధారపడ్డ రాజపేట మండలంలోని ఎండిన పంట పొలాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతూ రైతన్నల కుటుంబాల ఆందోళనకు, అన్నిటికీ కారణం అవుతున్నాయని రాజపేట మండల జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, కో కన్వీనర్ కాయితి బాల్ రెడ్డిలు అన్నారు. సోమవారం రాజపేట మండల కేంద్ర పరిధిలో దార్ల శ్రీనివాస్ అనే రైతు అంకతి శ్రీనివాస కు చెందిన 5 ఎకరాల పొలంను కౌలుకు తీసుకొని మూడు ఎకరాలు వరి నాటు వేయగా రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి పోతూ బోర్ల నుండి నీరు రాకపోవడంతో పొలం ఎండిపోయిందని వివరించారు. పరిస్థితిపై ఆందోళన చెందుతూ రోదిస్తున్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ ప్రకారం 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి సాగునీరం దివ్వాలని గొలుసు కట్టు చెరువులన్నీ నీటితో నింపాలని డిమాండ్ చేశారు. పొట్టిమర్రి ద్వారా ముందుకు వెళుతున్న నీటిని రాజపేట మండలంలోని రైతులకు అక్కరకు వచ్చేలా మళ్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మంత్రులు వెంటనే మండలంను సందర్శించి కరువు మండలంగా ప్రకటించాలని పశువులకు ఉచిత గ్రాసం, నీటి తొట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజపేట మండల జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, కోకన్వీనర్ కాయితీ బాలరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బిజెపి మండల నాయకులు చిగుళ్ల బీరయ్య, చలమల్లపల్లి లక్ష్మణ్, పుల్లయ్య, సందిల భాస్కర్ గౌడ్ రైతు దార్ల శ్రీనివాస్ పొలాన్ని పరిశీలించి రైతును ఓదార్చారు

# ఘనం గా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు

*ఆలేరు మార్చ్ 3 ప్రభాతవార్త*

ఆలేరు మండలం శారజీపేట గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా దూడల ప్రణయ్ మంత్రిగా జి సౌమ్య ఎమ్మెల్యేగా ఉషస్విని జడ్పీ చైర్మన్ గా రచ్చ లలిత్రామ్, కలెక్టర్ నికిత ఆర్జెడిగా, డి ఈ ఓ మోనిక, ఎంఈఓ సాత్విక, సర్పంచ్ గా అర్పిత15 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జ్యోతి



రాజు,మధు సుధన్ రెడ్డి, శ్రీనివాస్, పి ఈ టీ. మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో హరే రామ నామ జప యజ్ఞం

*రాజాపేట, మార్చి 3 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో



సోమవారం మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో హరే రామ నామ జప యజ్ఞం నిర్వహించారు. అదరాసుపల్లి శ్రీధర శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ భజన కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం వంశపారంపర్య అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, నంగునూరు రాజు , సోమసాని చంద్రం, ఆడెపు శేఖర్, చామకూర భద్రయ్య, సంధిల భాస్కర్ గౌడ్, నాళ్ల శేఖర్, బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, కోనూరు బిక్షపతి, తదితరులున్నారు. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# అడ్డగోలుగ ఇసుక అనుమతి

*రాజపేట, మార్చి 3 ప్రభాతవా*

రాజపేట మండలంలో నీరు ప్రవహిస్తున్న వాగు నుండి అడ్డగోలు ఇసుక అనుమతి రవాణా విషయంపై రాజపేట గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గత నెల 23వ, తేదీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సమయంలో 14 ఇసుక ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వడం, అగ్రికల్చర్ పేరున ఉన్న ట్రాక్టర్లకు కూడా అనుమతిస్తూ, నిబంధనలు పాటించని ఇసుక ట్రాక్టర్ల పై ఇన్చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి నిర్లక్ష్య సమాధానం పై తెలియజేశారు. మరిన్ని రాజపేట మండలంలోని అక్రమాలపై ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన. మాజీ మున్సిపల్ చైర్మన్

*ఆలేరు మార్చ్ 3 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన బోనగిరి గణేష్ గౌడ్ మృతి చెందడంతో ఆయన మృతదేహానికి ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బింగి సత్యనారాయణ, ఎండి గోరెమియ, జింకల భరత్, పల్లె మహేష్, సంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు




# ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శిఆర్.సీత

*మోటకొండూర్ మార్చి 3 ప్రభాతవా*



హైదరాబాద్ లో జరిగే ప్రపంచ అందాల పోటీలను వ్యతిరేకించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత అన్నారు .ఆమే సోమవారం మండలంలోని ఇక్కుర్తి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు మహిళలను డబ్బు సంపాదించే ఆట వస్తువులా చూస్తున్నారని, దానిలో భాగమే 8న హైదరాబాద్ లో జరిగే అందాల పోటీలని, మహిళను అంగడి సరుకుగా చూసే ఈ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని, మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమిస్తేనే తమకు స్వేచ్ఛా సమనత్వాలు దక్కుతాయని, 21వ శతాబ్దంలో కూడా అధిక శాతం మహిళలు స్వేచ్ఛ లేకుండా జీవిస్తున్నారని, వారికి అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు మహిళలను మరింత అనగదొక్కే విదంగా ప్రవర్తిస్తున్నాయని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తుందని, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్లార జెట్కిన్, ఝూన్సీ లక్ష్మీభాయ్, చాకలి ఐలమ్మ లాంటి ఎందరో వీర మహిళలు ఇచ్చిన చైతన్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరబోయిన పద్మ, కట్కమోజు లక్ష్మీ, కొరుటూరి సబిత, ఓర్సు లక్ష్మీ, ఎం.డీ. జరీనా, రేగుల శైలజ, రుద్ర, వెంకటమ్మ, బండి గౌరమ్మ, బడికె మంగ, చొప్పరి మమత, గవ్వల పెంటమ్మ, కొరుటూరి భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా ఉంటాం

*. మిర్యాలగూడ. మార్చ్ 3 ప్రభాతవార్త:*



సామాజిక సేవలో భాగంగా పేద విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉంటామని లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిగంటల లింగయ్య, బి.ఎం నాయుడు లు అన్నారు. సోమవారం రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విద్యావేత్త కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు 75వ జయంతి సందర్భంగా పట్టణ శివారులోని మిరియం పిల్లల ఆశ్రమంలో విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ము క్కపాటి వెంకటేశ్వరరావు డాక్టర్ జాడి రాజు, పాశం రవీందర్ రెడ్డి, నీల మోహన్ రావు, గుండా రామారావు, అనంతరెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులున్నారు.

## రేషన్ బియ్యం అక్రమ దందాకు చెక్



చింతపల్లి,3మార్చి,ప్రభాతవార్త :
రేషన్ బియ్యం అక్రమ దందాను అడ్డుకునేందుకు సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.సోమవారం పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిటి మాచన రఘునందన్ మండల కేంద్రంలోని రేషన్ షాపులు,బియ్యం అక్రమ రవాణా చేసే వ్యక్తుల ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు.చింతపల్లిలో రహస్యంగా దాచి ఉంచిన రేషన్ బియ్యం నిల్వలు గుట్టు రట్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం దందా చేస్తే ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు.రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై పిడి యాక్ట్ ప్రకారం కేసులు పెట్టడం ఖాయమని అన్నారు.సుమారు 38 బ్యాగులు(12 క్వింటాళ్లు) రేషన్ బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకొని పౌరసరఫరా సంస్థ గిడ్డంగికి తరలించి బియ్యం తూకం చేసే ఎలక్ట్రానిక్ కాంటాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో పౌరసరఫరాల శాఖ,ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు కొట్టే వెంకటేష్,చింతపల్లి ఎస్ఐ యాదయ్య పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్రహ్మయ్య



నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:
అప్పలనర్సింహపురం గ్రామంకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు చుంచు ధర్మయ్య,భవాని దంపతుల కుమారుడు వివాహ మహోత్సవ రిసెప్షన్‌ను వేడుకలను పురస్కరించుకుని నూతన వధూవరులు గోపీనాధ్, నాగదీపికలను సోమవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ జిల్లా నాయకుడు మరికంటి రేణుబాబు, అప్పలనర్సింహపురం గ్రామ బిఆర్ఎస్ కమిటి అధ్యక్షుడు శీలం వెంకటనరసయ్య, కార్యదర్శి బందెల ప్రసాదు, ఉపాధ్యక్షుడు రాఘం విజయ్, చుంచు నాగేంద్రబాబు, కొండపల్లి నర్సింహరావు, ఎరగల కృష్ణ, కందుల వీరేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానా అభివృద్ది రూ.50లక్షలు మంజూరు



నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:
రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నేలకొండపల్లి ముస్లీమ్‌ల షాదీఖానా అభివృద్ధి నిర్మాణ పనులకు రూ.50లక్షల నిధులు మంజూర్ చేయడం పట్ల నేలకొండపల్లి జమా మసీదు కమిటీ ప్రతినిధులు తమ హర్షం ప్రకటించారు. విలేకరుల సమావేశంలో మా మసీదు కమిటీ అధ్యక్షుడు మహబూబ్అలీ, కమిటి ప్రతినిధులు షేక్.సుభాన్‌మియా, పఠాన్‌పాషా, షేక్.రసూల్, షేక్.గౌస్‌మియా, ఖాసీం, షేక్.ఖాజా, షేక్.షాకీర్, షేక్.సత్తార్ తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, దోసపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 11 శాతం రిజర్వేషన్ కల్పించాలి

కొండమల్లేపల్లి,3మార్చి,ప్రభాతవార్త :
ఎస్సీ వర్గీకరణ జనాభా ప్రాతిపదికన శాస్త్రీయబద్ధంగా 11శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మార్పిఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఎదుల ఎల్లయ్యమాదిగ ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ నెల 4నుండి 10వ తేదీ వరకు గ్రామ,మండల,నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో డప్పు బృందాలతో ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.14వ తేదీన నల్లగొండ జిల్లాలో జరిగే మహాప్రదర్శనకు ఎమ్మార్పిఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్నారని ,సమావేశంను విజయవంతం చేయాలని కోరారు.మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు పదవులు కేటాయించాలని కోరారు.



## సీలింగ్ భూములకు పట్టాలు పంపిణీ చేయాలి



మర్రిగూడ,3మార్చి,ప్రభాతవార్త :
ఖుదాభక్షిపల్లి రైతులకు సీలింగ్ భూములకు పట్టాలు పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులుకు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్,మండల కార్యవర్గ సభ్యులు ఎరుకలి నిరంజన్,ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్ పాల్గొన్నారు.

## యరుగండ్లపల్లిలో విషాదం

మర్రిగూడ,3మార్చి,ప్రభాతవార్త :



మర్రిగూడ మండలం య ం ర ం గ ం డ్ల ప ల్లి గ్రామంలో సోమవారం విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకివెళ్తే....( గామానికి చెందిన మైలారపు జంగయ్య (27) అనే వ్యక్తి హైద్రాబాద్‌కు కుటుంబ సభ్యులతో ప్రయాణి స్తున్నాడు.ఇబ్రహీం పట్నం గురునానక్ కాలేజీ సమీపంలో మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో జంగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.భార్య పార్వతమ్మ,కుమార్తె అశ్వితలకు తీవ్ర గాయాలు కావడంతో హైద్రాబాద్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.మృతుడి సమీప బంధువుల ఫిర్యాదు మేరకు మంచాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.ఈ ప్రమాద ఘటన గుర్తు కావడంతో యరుగండ్లపల్లి గ్రామంలో విషాధఛాయలుల నెలకొన్నాయి.హైద్రాబాద్ కూకట్‌పల్లిలో తను నివాసం ఏంటూ అక్కడే ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న జంగయ్య తన మామ సొంత గ్రామం నాంపల్లి మండలం లింగోటం గ్రామంలో శుభకార్యానికి హాజరై సోమవారం ఉదయం హైద్రాబాద్‌కు కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు.మృతినికి భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు.రోడ్డు ప్రమాదంలో తన కుమారుడికి జరిగిన దుస్సంఘటను తల్లిదండ్రులు, గ్రామస్తులు.సమీప బంధువులు జీర్ణించుకోలేక విషాదంలో మునిగారు.




## తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి జాతర



చండూరు రూరల్,3మార్చి,ప్రభాతవార్త :
మండలంలోగల తుమ్మలపల్లి గ్రామంలో వెలసిన రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 10 సోమవారం నుండి 20వ తేదీ గురువారం వరకు జరగే జాతరలో కొబ్బరికాయలు,లడ్డు ,పులిహోర,కొబ్బరిచిప్పల పాట,ఫోటోగ్రఫీకి సంబందించిన వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాటలో కొబ్బరికాయల పాట రూ.50,6000వేలు వరంగల్,పాలకుర్తికి చెందిన పుట్ట ఆంజనేయులు,లడ్డూ,పులిహోర రూ.35,2000 మిర్యాలగూడ, దుప్పలపాలెంకు చెందిన ధూపాటి నాగేశ్వర్‌రావు,కొబ్బరిచిప్పలపాట రూ.38000 నల్లగొండ, చర్లపల్లికి చెందిన రమ్మడాల నిరంజన్,ఫోటోగ్రఫీ పాట రూ.18000 నల్లగొండ ,షాబ్దుల్లాపురంకు చెందిన గంజి రవి వేలంపాటలో దక్కించుకున్నట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి ,దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ కె.భాస్కర్,పరిశీలకురాలు బి.సుమతి,గ్రామ పెద్దలు,వంశపారంపర్య అర్చకులు,మాజి చైర్మన్‌లు,మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చండూరు జాతర



చండూరు,3మార్చి,ప్రభాతవార్త :
ఈ నెల 4నుండి 9 వరకు చండూరులోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఇందులో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరుగనున్నది.స్వామి అమ్మవార్ల పట్టు వస్త్రాలకు ఉదయం 50 జతల ఎద్దుల శకటం(ఎద్దుల బండి)మీద అమర్చిన మగ్గంపైన తయారు చేయనున్నారు.ఈ సందర్భంగా చండూరు పురవీధుల్లో ఊరేగింపు జరుగుతుంది.6వ తేదీన గాయత్రీ యజ్ఞం,7న విమాన రథోత్సవం,8న అగ్నిగుండాలు,9న శ్రీ భూ నీళా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్లన్ని పూర్తయ్యాయని,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## కన్నుల పండుగగా సీతారాముల, రాధాకృష్ణ కళ్యాణోత్సవాలు

కామేపల్లి, మార్చి 3 ప్రభాత వార్త :
సద్గురు అవధూతేంద్ర సరస్వతి స్వామి స్మృతిమందిరంలో సోమవారం సీతారామచంద్రల రుక్మిణి సహిత రాధాకృష్ణ స్వాముల కళ్యాణ ఉత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండగ జరిగాయి.అవధూతేంద్ర సరస్వతీ స్వామి స్మృతి మందిరం 30వ,వార్షికోత్సవా లు ఏడు రోజులు పాటు హరే రామ సంకీర్తన సప్తహం జరిగాయి. అనంతరం స్వామివారి హారతితో ముగిశాయి.ఈ సందర్భంగా జరిగిన కళ్యాణోత్సవాల్లో గ్రామస్తులు వివిధ ప్రాంతాల నుండి భక్తులు విశేషంగా పాల్గొని కళ్యాణోత్సవాలు తిలకించారు. బలగం భార్గవ శర్మ సాయి రామకృష్ణ నరసింహ శర్మ నేతృత్వంలో జరిగిన కళ్యాణోత్సవాల్లో దేవాలయ కమిటీ అధ్యక్షుడు గొట్టుపర్తి శివాజీ, మహంకాళి రామ నరసింహం గుప్త , పోరండ్ల నెహ్రూ, కేశగాని వెంకటేశ్వర్లు, సర్వ లక్ష్మి,స్థానిక తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, మాజీ సర్పంచ్ అజ్మీర హరి నాయక్, బండి శ్రీనివాస్, దీవెల రామ నరసయ్య, నాగు బండి హనుమంతరావు, బైరోజు శ్రీనివాసాచారి, పెరుగు సైదులు, కేశ గాని నాగయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్, కోటగిరి రాము, గొట్టుపర్తి రఘు, భక్తులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సల్ల నవనీత్ కు ఆర్థిక సహాయం అందజేత

నకిరేకల్ ప్రభాతవార్త



మార్చి 3నకిరేకల్ వాసవి కపుల్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నకిరేకల్ వాస్తవ్యులు నిరుపేద కుటుంబంలో జన్మించిన సర్లే శ్రావణి కొడుకు నవనీత్( తిల్లి) అనే వ్యాధితో బాధపడు తున్నాడు శ్రావణి కుటుంబం రోడ్డు మీద చెప్పులు కుట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు వారి వైద్య ఖర్చులు నిమిత్తం చిరు సాయంగా వాసవి క్లబ్ కపుల్స్ వారి ఆధ్వర్యంలో వేణు మిల్ స్టోర్స్ తరఫున కపుల్స్ క్లబ్ కోశాధికారి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి నారు ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు తేలకుంట్ల రాజు ఉపాధ్యక్షులు కందగట్ల బాలాజీ ప్రధాన కార్యదర్శి శ్రీకాకుళ వెంకన్న చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ జోన్ చైర్మన్ గుండా నరేందర్ ఉప్పల సంతోష్ బండారు వేణుగోపాల్ గోలి పద్మ బ్రహ్మదేవర శ్రీను బ్రహ్మదేవర కళావతి తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందచేత

చిట్యాల, మార్చి 3, ప్రభాతవా



చ్రిట్యాల మండలం కుమ్మరి సంఘం అధ్యక్షులు మరియు చిట్యాల ఎలక్ట్రిషన్ యూనియన్ రాష్ట్ర నాయకుడు అరూరి సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్నటువంటి బరాల లక్ష్మమ్మను పరామర్శించి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం, పండ్లను అందచేశారు. చిట్యాల ఎలక్ట్రిషన్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బెల్లి యాదయ్య, చిట్యాల ఎలక్ట్రిషన్ యూనియన్ గౌరవ సలహాదారులు , శాలివాహన సంఘం గౌరవ అధ్యక్షులు తాడూరు చంద్రం, ఎలక్ట్రికల్ యూనియన్ రాష్ట్ర గౌరవ సలహాదారులు కుమ్మరి సంఘం మాజీ అధ్యక్షులు ఖమ్మంపాటి నరసింహ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు అభినంద

చిట్యాల, మార్చి 3, ప్రభాతవా



ర్తోబోటిక్స్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.అశ్విత్, ఎం.సంకీర్తనలను సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు. హైదరాబాద్ ఉప్పల్ లోని మినీ శిల్పారామం లో సోహాన్ అకాడమీ నిర్వహించిన రోబోటిక్స్ ప్రదర్శనలో పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రదర్శించిన స్మార్ట్ సిటీ ఎగ్జిబిట్ కు సందర్శకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. గ్రాండ్ మాస్టర్ చాలెంజ్ ను పూర్తిచేసి విజేతలు గా నిలిచినందుకు సోహాన్ అకాడమీ వ్యవస్థాపకుడు కొమరగిరి సహదేవ్ చేతుల మీదుగా ట్రోఫీ ని గెలుచుకున్నారు. ఈ

# ఘనంగా ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 3




ఉన్నత చదువులు చదివి ఉత్తమమైన భవిష్యత్తుని నిర్మించుకోవాలని, భవిష్యత్తులో సన్మార్గంలో ఇతరులకు వీలైనంతగా సహాయం చేయాలని తమకు సహాయం చేసిన వారిని ఎన్నటికీ మరువ వద్దని,తల్లిదండ్రులను గౌరవించాలి, వారికి సమాజంలో మంచి పేరు తేవాలని, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, క్రమశిక్షణతో సద్గుణ నడవడికతో ఉండాలని ఆకాంక్షించారు స్ఫూర్తి కళాశాల ప్రధానాధ్యాపకులు సాగి శైలేంద్రకుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.సోమవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జరగబోవు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలని విద్యార్థులు శ్రద్ధతో చదివి,మంచిగా రాసి మంచి ఫలితాలు పొందాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు తమ తమ నైపుణ్యాలతో నృత్య ,నాటిక ప్రదర్శనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవహర్త ముద్దం నరసింహ గౌడ్ కళాశాల యాజమాన్య బృందం మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్,వంగాల శ్రీనివాస్ రెడ్డి,కొప్పు నాగరాజు,ముద్రబోయిన మల్లేష్,కావటిసత్తయ్య,తరాలశ్రీశైలం,అధ్యాపకులుబ్రహ్మచారి, శ్వేత ,గణేష్ ,సంధ్య ,నర్సింహ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సైదమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 3



మండలంలోని ఏపి లింగోటం గ్రామానికి చెందిన బాషపాక సైదమ్మ అనారోగ్యంతో మరణించగా నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సోమవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నక్కలపల్లి పేద విద్యార్థినికి కోమటిరెడ్డి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 3

మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన పేద విద్యార్థికి అందరి ప్రియతమ నేత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానినఇ అండగా నిలిచి మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.నక్కలపల్లి గ్రామానికి చెందిన దుప్పెల్లి మేఘన కష్టపడి చదివి కరీంనగర్ లో ఫిజియోథెరఫీ లో సీట్ సాధించింది కానీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి పై చదువులు చదవలెను అనే దిగులుతో ఉండటంతో ఎమ్మెల్యే మరియు తెలిసిన వారితో కలిసి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిశారు.విషయం తెలుసుకున్న కోమటిరెడ్డి వెంటనే నేనున్నా అంటూ చదువు మొత్తానికి 4 సంవత్సరాలుకు అయ్యే మొత్తం ఫీజ్ కట్టి ధైర్యాన్ని నింపారు.విద్యార్థిని చదువుకు సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు,మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.పేదింటి విద్యార్థినికి అండగా నిలిచిన వారిలో అక్కెనపల్లి మాజి సర్పంచ్ చంద్రశేఖర్,ముద్దం నర్సింహ,దనుగుల వెంకట్ జిల్లా పృధ్వి రాజ్ ,గండికోట మధు, ఈద శ్రీను, గండికోట యాదయ్య ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యుత్ షాక్ తో యువకుడి మృతి

బీబీనగర్, మార్చి 3 ప్రభాతవార్త:

విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని బ్రాహ్మ ణపల్లి గ్రామంలో సోమఎారం చోటు చేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సురకంటి అజయ్ రెడ్డి (35) వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు తెలిపారు. అజయ్ రెడ్డి వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళగా సర్వీస్ వైర్ల వద్ద ప్రమాదవశతో కుడి కాలికి కుడి చేయికి కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుడి తల్లి సురకంటి విమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# త్రాగునీటి ఎద్దడినివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

తిపురారం. ప్రభాతవార్త:



ప్రస్తుత వేసవి సీజన్ లో గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణ కు ముందస్తుగా ప్రత్యేకకార్యాచరణతో ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, విద్యుత్ శాఖ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి వనరులకు అవసరమైన మరమత్తు లు చేపట్టి, నల్లాల బిగింపు చేతిపంపుల మరమ్మత్తులు, పైపులైన్ ల లీకేజీ, ఆన్ ఆఫ్ పద్ధతిలో అందరికీ త్రాగునీరు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు నిరంతరం సరఫరా కొనసాగించాలని, మిషన్ భగీరథ, గ్రిడ్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఇంటింటికి తాగునీరు అందించేలా చూడాలన్నారు. త్రాగునీటి లభ్యత, అవసరాలను గుర్తించి ప్రజలను సమన్వయం చేస్తూ నీటి వినియోగ ప్రాధాన్యత పై వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రజా భాగస్వామ్యంతో అక్రమ నల్లా కలెక్షన్లను నియంత్రించి అందరికీ తాగు నీరందే లా చూడాలన్నారు. సమస్య తీవ్రం కాకుండా ఎక్కడికి అక్కడే వాటినిపరిష్కరిస్తూ, మీ పరిధిలో పరిష్కారం కాన సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ గోపాలకృష్ణ, విద్యుత్ ఏఈ బాలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# యాదగిరీషునికి టీటీడీ నుంచి పట్టువస్త్రాలు సమర్పణ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమకూరాయి. సోమవారం తిరుమల తిరుపతి దేవస్థాన అదనపు కార్యనిర్వహణాధికారి వెంకయ్యచౌదరి పట్టు వస్త్రాలను తీసుకుని రాగాదేవస్థానం వద్దకు వచ్చిన ఆయనకు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నర సింహస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లను గావించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం యాదగిరిగుట్ట ఈవో భాస్కరరావు శ్రీస్వామి వారి ప్రసాదం, చిత్రపటాన్ని బహూకరించారు.

# ఐదు కేజీల గంజాయి పట్టివేత

## బైకు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం

## ఇద్దరిపై కేసు నమోదు

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*

ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు గూడూరు సిఐ జి సూర్యప్రకాష్ తెలిపారు. ఈమేరకు సోమవారం సదరు వివరాలను విలేకరులకు వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు మండలంలోని మట్టెవాడ క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టగా ఒక ద్విచక్రవాహనంపై మహబూబాబాద్‌కు తరలిస్తున్న ఐదు కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. దిని విలువ రూ.2.72 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. గంజాయిని తరలిస్తున్న గూడూరుకు చెందిన దామెర అలియాస్ మేడ సుజిత్, మండలంలోని పొనుగోడు శివారు టేకులతండాకు చెందిన ఆటో డ్రైవర్ భూక్యా మనేష్‌లను అరెస్టు చేసి వారి నుండి గంజాయితో పాటు వారు ఉపయోగించిన ద్విచక్రవాహనం, రెండు మొబైల్‌ఫోన్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. వీరిద్దరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని



సీలేరు నుండి గంజాయి గూడూరుకు తీసుకువచ్చి దానిని మహబూబాబాద్‌లో విక్రయించేందుకు వెళుతున్న క్రమంలో పట్టుబడినట్లు తెలిపారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని, గంజాయి, డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారమివ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి వినియోగించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎఎస్ఐ బిచ్చానాయక్, పిసిలు రాజేష్, ప్రణీత్, అశ్రు, సుధాకర్, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంతాన సభలో సిపిఎం నాయకులు.

*..కారేపల్లి,మార్చ్ 03 ప్రభాతవా*

చీమలపాడు ప్రాంతంలో సిపిఎం పార్టీకి అండగా నిస్వార్థ సేవలు అందించిన కామ్రేడ్ ఎరిపోతు నాగయ్య మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం కొనియాడారు. సిపిఎం సీనియర్ పార్టీ సభ్యులు ఎరిపోతు నాగయ్య అనారోగ్యంతో అకాల మృతి చెందడంతో నాగయ్యకు పూలమాలలతో,భౌతిక కాయంపై జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ..హమాలీ యూనియన్ కట్టి ఎంతో మందికి ఉపాధి చూపించి కార్మికులకు అండగా నిలిచారని ఎఅన్నారు

# టిఎస్‌యుటిఎఫ్

## జిల్లా కార్యదర్శిగా రమేష్

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*



టిఎస్‌యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని భూపతిపేట పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు బోడ రమేష్ నియామకమయ్యారు. ఈమేరకు సోమవారం పాఠశాల హెచ్‌ఎం బొల్లం గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రమేష్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల గురించి సంఘం ద్వారా ప్రభుత్వ ధృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ కృష్ణమూర్తి, నీరజ, మల్లారెడ్డి, వసంత, కీర్తి పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో స్వయంపాలన దినోత్సవం

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*



గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు సీనియర్ విద్యార్థులు ఉపాధ్యాయుల అవతారమెత్తి తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సదాశివ మాట్లాడుతూ స్వయంపరిపాలన దినోత్సవం ద్వారా ఉపాధ్యాయుల వృత్తి, భాధ్యతల గురించి విద్యార్థులకు అవగతమవుతుందన్నారు. విద్యాశాఖ అధికారులుగా, హెచ్‌ఎం, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి ఉపాధ్యాయుల అభినందనలు పొందారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పరీక్షాప్యాడ్స్ పంపిణి చేసిన ఉపాధ్యాయురాలు

*కేసముద్రం, మార్చి 3, ప్రభాతవార్త*



వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లినప్పటికీ తాను అప్పటి వరకు పని చేసిన పాఠశాల విద్యార్థుల పట్ల తన ప్రేమను ప్రదర్శించింది ఓ ఉపాధ్యాయురాలు. తన స్వంత ఖర్చుతో 70 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ బహుకరించింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కల్వల ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన ఒంటెల సుమలత ఇటీవల స్పౌజ్ క్యాటగిరిలో వరంగల్ జిల్లా గీసుగొండ పాఠశాలకు బదిలీపై వెళ్లింది. కాగా సోమవారం పాఠశాలలో ఆమెకు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సుమలత కల్వల పాఠశాల విద్యార్థులకు 70 పరీక్షా ప్యాడ్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మీఓ కె యాదగిరి, కాంప్లెక్స్ హెచ్‌ఎం బండారు నరేందర్ మాట్లాడుతూ సుమలత కల్వల పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయులు గోపి, స్వరూప, హరికృష్ణ, శ్రీదేవి, మోహనకృష్ణ, సిబ్బంది శోభ, జ్యోతి, రమ పాల్గొన్నారు.

# హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలి

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*

ఎజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే ప్రయత్నం చేసే వారిపై ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ భూమి హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు పొడుగు రామారావు కోరారు. ఎజెన్సీ గిరిజన గ్రామంగా కొనసాగుతున్న గూడూరు గ్రామాన్ని షెడ్యూలు గ్రామాల జాబితా నుండి తొలిగించాలని ఈ ప్రాంత గిరిజనేతరులు చేస్తున్న ప్రయత్నం సరైందికాదన్నారు. రాజ్యాంగబద్ధమైన ఆదివాసీ హక్కులను పరిరక్షించాలని కోరారు. ఎజెన్సీ ప్రాంతాలకు వలసవచ్చిన లంబాడీలు ఆదివాసీలకు వర్తించే చట్టాలు మావే అని చెప్పుకుంటున్నారని, కొంతమంది 1/70 పేరుతో గిరజనేతరులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ బద్ధంగా ఆదివాసీలకు అమలు కావాల్సి న గిరిజన చట్టాలను లంబాడీలకు వర్తింపచేయరాదని ఆయన కోరారు.

# చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*



యువత డ్రగ్స్, గంజాయి, మద్యం, గుడుంబా, గుట్కా సేవనం వంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, తద్వారా తమ బంగారు భవిశ్యత్తులను పాడు చేసుకోవద్దని గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి కోరారు. గూడూరులోని ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి నిర్వహించిన పోలీస్ జాగృతి కళాజాతలో ఆయన మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, గుడంబా తయారీ, సేవనం చట్ట విరుద్ధమని, ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మూఢ నమ్మకాలను ప్రోత్సహించవద్దన్నారు. ఇలాంటి నమ్మకాల పట్ల ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. మత్తు పదార్థాల వినియోగం, మూఢ నమ్మకాల వల్ల ప్రజలకు జరిగే నష్టాల గురించి కళాజాత కళాకారులు తమ కళారూపాల ద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ బిచ్చానాయక్, కళాబృందం కళాకారులు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

*కేసముద్రం, మార్చి 3, ప్రభాతవార్త*



జిల్లాలోని వివిధ గ్రానైట్ క్వారీల్లో పని చేస్తున్న కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేసారు. ఈమేరకు కేసముద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ క్వారీలలో వివిధ విభాగాల్లో, వివిధ క్యాటగిరిల్లో కార్మికులుగా పని చేస్తున్నారని, ప్రమాదకరమైన ప్రాంతాల్లో పని చేసే కార్మికులకు కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు అవసరమైన హెల్మెట్లు, గ్లాసులు, మాస్కులు, సేఫ్టీషూలు వంటి వాటిని ఇవ్వకుండా పని చేయిస్తున్నారని ఆరోపించారు. కార్మిక చట్టాలకు సంబంధించిన నిబంధనలను పాటించడం లేదన్నారు. అనుమతులు లేనప్పటికీ భారీ పేలుళ్లతో బండరాళ్లను పగలగొడుతున్నారని, దీని వల్ల చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో సామాగ్రి కదులుతూ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆరోపించారు. కొన్ని ఇళ్ల గోడలకు పగుళ్లు కూడా వస్తున్నాయన్నారు. కార్మిక చట్టాల ఉల్లంఘనపై ఎవరికి ఫిర్యాదు చేయాలో ఆ అధికారుల వివరాలను ప్రతి క్వారీలో బోర్డుల ద్వారా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. కార్మికుల రక్షణ చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మైనింగ్ ఎడికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోతు బిచ్చానాయక్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎంపిపి పరామర్శ

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*



గూడూరుకు చెందిన నీలం వీరయ్య, మండలంలోని పడమట తండాకు చెందిన తోప్యానాయక్‌లు సోమవారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ పరామర్శించారు. మృతదేహాలపై పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియల కొరకు తన వంతుగా ఆర్థికసాాయమందించారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు పాల్గొన్నారు.

## ఇస్కిళ్ల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**రామన్నపేట, మార్చి 3 ప్రభాతవార్త**

మండలంలోని ఇస్కిళ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక వసతులను అలాగే పలు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని గ్రామంలోని హరిజనవాడలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అలాగే అర్హులైన వారిని సంబంధిత అధికారులు గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఎన్ని ఉన్నాయని సంబంధిత ఏ ఈ కోటేశ్వరరావు ను అడగడంతో 9 ట్రాన్స్ఫార్మర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు పిహెచ్సి కేంద్రంలో ఎంతమంది బాలింతలు ఉన్నారని ప్రశ్నించగా ఏఎన్ఎం ప్రస్తుతం 8 మంది బాలింతలు ఉన్నట్లు సమాధానం ఇచ్చారు పబ్లిక్ స్థలంలో చెత్తాచెదారాన్ని వేసే వారికి నోటీసులు ఇవ్వాలని పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు



గ్రామంలోని నర్సరీలో మొక్కలు పెరగడం లేదని విత్తనాలు నాటారా లేదా అనే విషయంపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు వెంటనే నర్సరీని బాగా డెవలప్ చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ కే గంగాధర్ డి ఆర్ డి ఓ నాగిరెడ్డి డిపిఓ సునంద డిప్యూటీ సిఇవో విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీడీవో భూక్య నాయక్ తాసిల్దార్ లాల్ బహదూర్ డి ఎల్ పి ఓ ప్రతాప్ నాయక్ డి ఈ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ దీన్ దయాల్ పి ఆర్ ఏ ఈ గాలయ్య లతోపాటు సంబంధిత అధికారులు ఉన్నారు

## రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**





జిల్లాలో మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఇంటర్ మీడియేట్ వార్షిక పరీక్షలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేటలో 13 పరీక్ష కేంద్రాలు, కోదాడలో 8, నడిగూడెం లో 2,హుజూర్నగర్ లో 2,మఠంపల్లి లో 1,నేరేడుచర్ల లో 1,తిరుమలగిరి లో 2,తుంగతుర్తి లో 2,ఆత్మకూరు (ఎస్ )మండలంలో 1 పరీక్ష కేంద్రం జిల్లాలో మొత్తం 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాన్ని ఒక్క రోజు ముందుగానే చూసుకోవాలని అలాగే ప్రతిరోజూ పరీక్ష కేంద్రానికి ఒక్క గంట ముందుగానే చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.

## గిరిజన ఉపాధ్యాయునులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**తుంగతుర్తి మార్చి 3 ప్రభాతవార్త**

తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థినుల జీవితాలతో ఆడుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే మందుల సామిల్ ఆరోపించారు. సోమవారం ఉదయం 8 నిర్వహించే ప్రార్ధన సమయానికి ఆయన గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రార్థన సమయంలో 36 మంది



ఉపాధ్యాయినీలు హాజరు కావలసి ఉండగా కేవలం అక్కడ ఐదుగురు ఉపాధ్యాయినీలు మాత్రమే ఉండటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయినీలు విద్యార్థినిలకు ఏమి బోధిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల సక్రమంగా నిర్వహించవలసిన ప్రిన్సిపాల్ అరుణ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విధులకు సక్రమంగా రావడం లేదని గ్రహించామని అన్నారు. ఇక్కడ ఎవరి ఇష్ట రాజ్యం వారిదే నడుస్తుందని ఎవరు ఎప్పుడు వచ్చినా ప్రశ్నించే వారే లేరని అన్నారు. పాఠశాలను పర్యవేక్షణ చేయవలసిన ఆర్ సి ఓ పాఠశాలకు వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ఒకవేళ ఆయన వస్తే గురుకులం ఇంత అధ్వానంగా ఉండదని అన్నారు. డిప్యూటేషన్లో ఆ నలుగురు...... ఎక్కడో వందల కిలోమీటర్ల దూరంలో విధులు నిర్వహించవలసిన ప్రిన్సిపాల్ మరో ముగ్గురు



ఉపాధ్యాయులు పైరవులు చేసుకొని తమకు అనుకూలంగా ఉండేలా తుంగతుర్తి గురుకులానికి డిప్యూటేషన్ తెచ్చుకున్నట్టు తెలిపారు. ఈ నలుగురు కూడా విధులు సక్రమంగా నిర్వర్తిస్తలేరనివారి డిప్యూటేషన్ రద్దుచేసి వారిని యధా స్థలానికి పంపాలని సొసైటీ ఉన్నతాధికారులను కోరారు. ప్రభుత్వం విద్యార్థినుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మెనూ చార్జీలు పెంచిన ఇక్కడ గురుకులంలో మాత్రం ఆ సొమ్మును ఉపయోగించిన దాఖలాలు లేవని అన్నారు. సోమవారం ఉదయం అల్పాహారంగా కిచిడి వండి విద్యార్థులకు పెట్టారు. అది కేవలం అన్నానికి పసుపు రాసినట్లు ఉంది కానీ అందులో ఏ ఒక్క దినుసులు లేకపోవడాన్ని తమను కలిసి వేసిందని అన్నారు. ఇంత అధ్వానంగా ఉన్న ఉపాధ్యాయినీలు సమయానికి రాకున్నా పిల్లలు వారి వైపు మాట్లాడే విధంగా మనసుకునే విధానం విచిత్రంగా ఉందని అన్నారు. గురుకుల పాఠశాల అపరిశుభ్రత విషయాన్ని కలెక్టర్ కు ఫోటోలతో సహా పత్రికల వారితో పంపించాం అని తెలిపారు. ఈ గురుకుల తతంగాన్ని మొత్తం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తో సొసైటీ ఉన్నత అధికారులతో మాట్లాడి అక్కడి పరిస్థితి ఎమ్మెల్యే వివరించారు. వెంటనే విచారణ జరిపించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న, మెను అమలు చేయని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

## గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాల నిర్మూలనపైన సాంస్కృతిక సారధి కళాజాత

**తిరుమలగిరి మార్చి 3 ప్రభాతవార్త.**



సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని కన్నారెడ్డికుంట తండ గ్రామపంచాయతీలో కళాజాత ఆధ్వర్యంలో కళాకారుల చేత అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ మత్తుకు బానిసలు కావద్దు తల్లిదండ్రులకు భారం కావద్దు అని ఆయన తెలిపారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా సారా నిషేధం పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ కేతిరెడ్డి మంగ. ఏఎన్ఎం మేడే యూసీస్. ప్రవళిక సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గద్దం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది ప్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 3, ప్రభాతవార్త**

ఈనెల 8 న హుజూర్ నగర్ న్యాయస్థానాల ప్రాంగణంలో నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ సూచించారు సోమవారం న్యాయవాదులతో, పోలీస్ అధికారులతో విడివిడిగా ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను రాజీ చేసి సూర్యాపేట జిల్లాలో హుజూర్ నగర్ న్యాయస్థానం మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేయడం గర్వకారణమని అదే ఒరవడిని వచ్చే లోక్ అదాలత్ లో కొనసాగించాలని ఆయన వారిని కోరారు. లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడం తో సత్వర న్యాయం లభిస్తుందని, కోర్టులలో పెండింగ్ కేసుల భారం తగ్గిపోతుందని ఆయన తెలిపారు. పోలీసులు న్యాయవా దులు కక్షిదారులను చైతన్యవం తులను చేసి ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ కావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీనివాసుల రేణు కా దేవి, న్యాయవాదులు కాల్వ శ్రీనివా సరావు, చనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య, జక్కుల నాగేశ్వరరావు, జక్కుల వీరయ్య, రమణారెడ్డి నారా యణరెడ్డి, వట్టికూటి అంజయ్య, గొట్టె ప్రశాంత్, కొట్టు సురేష్, కమతం నాగార్జున, పాలేటి శ్రీనివాసరావు, చక్రాల వెంకటేశ్వర్లు, ఎం ఎస్ రాఘ వరావు, ప్రదీప్తి, సంధ్య, వెంకట్ రెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, భానోతు శ్రీను నాయక్, డీ ఎస్ పి శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, హుజూర్ నగర్, మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు పోలీస్ స్టేషన్ ల ఎస్ ఐ లు జి ముత్తయ్య , బాబు, పరమేష్, అంతిరెడ్డి, సిహెచ్ నరేష్, రవీందర్ నాయక్, లక్ష్మీ నరసయ్య న్యాయశాఖ సిబ్బంది శ్యామ్ కుమార్, సుశీల తదితరులు పాల్గొన్నారు.



## లో వోల్టేజీ ట్రాన్స్ఫార్మర్ల సమస్యలకు చెక్

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట మండల పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఎండాకాలం లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి మండల విద్యుత్ అధికారులు ఏఈ సురేందర్ నాయుడు విద్యుత్ సిబ్బంది పరిశీలించి ఓల్టేజ్ సమస్య ఉన్న ట్రాన్స్ఫారం ను మార్చడంలో భాగంగా యాదగిరిగుట్ట టౌన్ పాతగుట్ట టెంపుల్ రోడ్ లో 100 కేవీఏ నుండి 160కేవీఏ మార్చడం జరిగింది. మరియు పెద్ది రెడ్డి గూడెంలో 63 కేవీఏ డీటీఆర్ నుండి 100 కేవీఏ వరకు పెంచడంతోపాటు పాత గుట్ట రోడ్, ప్రశాంత్ నగర్లో 100 కేవీఏ డీటీఆర్ నుండి 160 కేవీఏ డీటీఆర్ వరకు పెంచడంతో ఎండాకాలంలో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగనున్నట్లు ఏఈ సురేందర్ నాయుడు తెలిపారు.

# యువత శక్తిని నిర్వీర్య పరుస్తున్న పాలకుల విధానాలు

## ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్

మార్చి 3, ప్రభాతవార్త బాలసముద్రం

:దేశ అభివృద్ధికి వెన్నెముక అయినా యువత శక్తిని పాలకుల విధానాలు నిర్వీర్య పరుస్తున్నాయని ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. సోమవారం అందర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్,వరంగల్ లో ఏఐఎఫ్ డి వై రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు కర్ర రాజిరెడ్డి అధ్యక్షతన జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ సుదీర్ఘంగా పరిపాలించిన కాంగ్రెస్ పాలన 10 సంవత్సరాల పరిపాలన చేసిన బిజెపి పాలన తమ స్వార్థ ప్రయోజనాల కోసం దేశాన్ని రాష్ట్రాలను పరిపాలిస్తూ దేశ రాష్ట్రాల అభివృద్ధికి వెన్నెముక అయిన యువత శక్తిని నిర్వీర్య పరిచే మతోన్మాద ఆర్థిక విదేశీ విష సంస్కృతి లాంటి అనేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. యువత పూర్తిగా ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న మద్యపానం ధూమపానాలతో పాటు అంతర్గతంగా బలపడుతున్న డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడే విధంగా నేటి పాలకుల విధానాలలో స్పష్టం కానొస్తుందని ఆరోపించారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వాలు యువజన రంగాల అభివృద్ధిలో ఎలాంటి సమగ్రమైన విధానాన్ని రూపొందిస్తలేదని నేటి యువత ప్రభుత్వాల తప్పుడు విధానాలపై బలమైన యువజన ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి కోటి




ఉద్యోగాల పేరుతో బిజెపి ప్రభుత్వం లక్ష ఉద్యోగాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసాలు చేసినప్పటికీ వారి మోసాలకు ప్రత్యామ్నాయంగా నేను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ సమస్య యువజన సమస్య పరిష్కరిస్తాదని అధికారంలో తీసుకొస్తే గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ పాలన ఉందని దీనివలన యువజన అభివృద్ధికి ఎలాంటి ఉపకారం లేదని అన్నారు. ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగ భృతి, గ్రామీణ నిరుద్యోగులకు సాగుభూమి పంపిణీ, ఉపాధి అవకాశాల కోసం ఏఐఎఫ్ డివై భవిష్యత్తు కార్యచరణను ఈ సమావేశం ప్రకటించిందని తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరుద్యోగ,యువజన వ్యతిరేకంగా విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు నిరసన తెలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశం తీర్మానించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర నాయకులు మంద రవి, నీల రవీందర్, డి. మధుసూదన్, జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాగుర్ల వెంకటేశ్వర్ల ను సత్కరించిన గందె వెంకటేశ్వర్లు



పరకాల మార్చి 3 (ప్రభాత వార్త)

వరంగల్ హన్మకొండ జిల్లా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన నాగుర్ల వెంకటేశ్వర్ల ను అరుణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ యజమాని గందె వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపి సన్మానంతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఫర్టిలైజర్స్ ,పెస్టిసైడ్స్, సీడ్స్ రంగంలో వరంగల్ హన్మకొండ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ కి ఎనలేని సేవలు అందిస్తూ ఒక ప్రత్యేక పాత్రను పోషిస్తూ ఎరువుల పురుగుమందులు విత్తనంపై దుకాణాల యజమానుల సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తూ వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాగుర్ల వెంకటేశ్వర్లుకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పై 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోండి

పరకాల మార్చి 3 (ప్రభాతవార్త)


అనాధికార లే అవుట్ల ప్లాట్లు, లే ఔట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, సెలవు రోజుల్లో కూడా ఓపెన్ చేసి ఉంటాయని దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ లో తెలియజేసి తమ సందేహాలను నివృత్తి చేసుకొనగలరని తెలుపుతూ ఆన్ లైన్ సదుపాయం లేనివారు,ఆన్లైన్ పేమెంట్ పై అవగాహన లేనివారు ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ లో ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చునని తెలియజేస్తూ ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ లో 25 రాయితీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కృతిమ గర్భాదరణ చేయడం వల్ల మేలు.

## పశువైద్యాధికారి డాక్టర్ సునీల్.

శాయంపేట, మార్చి 3 ,ప్రభాతవార్త:

లింగ నిర్ధారిత వీర్యంతో కృతిమ గర్భాదరణ చేయడం వల్ల మేలు జాతి ఆడ దూడలు వృద్ధి చెందుతాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. సోమవారం గోపాల మిత్ర ఆధ్వర్యంలో మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.



ఈ శిబిరానికి డాక్టర్ సునీల్ పాల్గొని 29 పశువులకు గర్భాదరణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపెర్వైసర్ ప్రకాష్ రెడ్డి గోపాలమిత్ర సుదర్శన్ ,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ ఐ పవర్ కమిటీ సభ్యురాలుగా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్

కారేపల్లి మార్చి03 ప్రభాతవార్త

ఇంటర్ పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లాలో ఏర్పాటుచేసిన ఐపవర్ కమిటీకి కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి ని సభ్యురాలుగా నియమించారు జిల్లావ్యాప్తంగా మార్చి ఐదో తారీకు నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆధ్వర్యంలో కమిటీని నియమించారు.ఈ కమిటీకి కారేపల్లి ప్రభుత్వ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ ని నియమించారు.కాగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలకు అనుసరించాల్సిన విధి విధానాలను నిర్ణయించడానికి,ఈ హైపవర్ కమిటీ ప్రభుత్వానికి తగు సూచనలు సలహాలను అందిస్తుందనీ అన్నారు.

# 10 ఏళ్లు బిజెపి బిఆర్ఎస్ పార్టీలు అధికారం లో ఉండి ఏం చేశాయి

మార్చి 3, ప్రభాతవార్త బాలసముద్రం

:వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన తరుణంలో వరంగల్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సందర్భంగా హనుమకొండ డిసిసి భవన్ నందు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎంపీ శ్రీమతి కడియం కావ్య గారు, మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గారు, సహచర ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మరియు కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ లతో కలసి వరంగల్ ఎయిర్పోర్ట్ అనుమతులు తీసుకరావడం కోసం కృషి చేసిన గౌరవ సిఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్ పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపిందన్నారు. 10 సంవత్సరాలల్లో సిటిలో అండర్ డ్రైనేజ్ తీసుకురాని మీరు ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ వారు ఎయిర్ పోర్ట్ తీసుకు వచ్చిన్రు అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు. పది సంవత్సరాలు బిజెపి మరియు ఆర్ఎస్ ప్రభుత్వం కలిసి అధికారంలో ఉండి ఎయిర్ పోర్ట్ ఎందుకు తీసుకు రాలేదో ముందు జవాబు చెప్పండి అని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధిలో పదేళ్లలో తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న సెంట్రల్ జైలు ను కొలగొట్టి కమిషనల కోసమే 24 అంతస్తుల భవనంతో ఆసుపత్రి పనులు నిర్మాణం చేస్తోంది.ఎన్నికలకు ముందు మేము హామీ ఇచ్చిన విధంగా ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో పటు అవుటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మాస్టర్ ప్లాన్ అమలు చేస్తాం, ఈ రోజు మీరు మాట్లాడుతుంటే సిగ్గనిపిస్తుంది. ఒకసారి గుర్తు చేసుకొండి మీరు వరంగల్ వచ్చినప్పుడల్లా అమలుకు నోచుకోని ఎన్ని హామీలు ఇచ్చారో గుర్తు చెయ్యమంటారా ? కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక బిజెపి బిఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోంది. రేవంత్ రెడ్డి కృషి వల్లనే మామునూర్ ఎయిర్ పోర్ట్ వచ్చింది. ఇప్పుడు కాజిపేట్ కు రైల్వే డివిజన్ తేవడానికి ఢిల్లీ కి వెళ్తున్నాం. ఎయిర్పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ను సిద్ధం చేయాలని ఎయిర్పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది, మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది, ఆభూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది అన్నారు. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ ఖిరెక్కలుఖి రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్టు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది అన్నారు… కాంగ్రెస్ పార్టీ ని పాకిస్తాన్ తో పోల్చడం చాలా బాధాకరం. ఢిల్లీ లో అంబేద్కర్ బొమ్మ తీసివేయడం చాలా దుర్మార్గం. మా నాయకులు గ్రౌండ్ నుండి వచ్చారు. విద్య, వైద్యం మీద కూడా చాలా ఇంట్రెస్ట్ చూపెడుతున్నాము. రైతు రుణమాఫీ అన్నీ చేస్తున్నాము. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు ఆస్తులు కూడా బెట్టుకున్నారు. మా సీఎం, డిప్యూటీ సిఎం మంత్రులు ఒక గొప్ప నిబద్ధతో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు అన్నారు. మమూనూరు విమానాశ్రమం రైతులతో వరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాష్ రెడ్డి గారు మరియు నేను స్వయంగా రైతులతో మాట్లాడి వారి ఒప్పించి మీకు తగిన న్యాయం చేస్తాం అన్నారు. మా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు అందరం కలిసి కట్టుగా పని చేస్తున్నాము అన్నారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ జా కి విజప్తి చేస్తున్నాం, మొన్న ఎలక్షన్ కోడ్ ఉన్నా కూడా బిజెపి నాయకులు టెంటులు వేసుకొని సంబరాలు జరుపుకున్నారు. వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తునన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేసి పెట్టుబడిదారులను సకల సౌకర్యాలు కల్పిస్తడం తో సౌత్ కొరియా దేశం నుంచి పెట్టుదారులు పెట్టేందుకు వస్తున్నారు అన్నారు



## దినోత్సవంలోపాల్గొన్నఉపాధ్యాయులు

*నేరేడుచర్ల, మార్చి3 ప్రభాతవార్త*



నేరేడుచర్లమండలంమేడారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజకీయనాయకులుగా, అధికారులుగా వ్యవహరించడంతో పాటు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించి ఆకట్టుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనభర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజే శా రు. ఈకార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు పరశురాములు, ఉపాధ్యాయులు నవ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, గుర్వయ్య, శ్రీనివాస్ రావు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## మహిళలపై అత్యాచారాలు దాడులను అరికట్టాలి

*నేరేడుచర్ల, మార్చి 3 ప్రభాతవార్త*



మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులను అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు లక్ష్మి డిమాండ్ చేశారు, ఆమె సోమవారం నేరేడుచర్లలో మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న విధానాల వల్ల రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు, పని జరిగే ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8 వరకు అన్ని గ్రామాలల్లో శ్రామిక వర్గ మహిళా దినోత్సవాలు జరపాలని, మహిళలందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ కార్యదర్శి పావని, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, శ్యామల, నట్టు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

## తనిఖీల్లో పట్టుకున్న నిషేధిత ప్లాస్టిక్ కవర్లను ప్రదర్శిస్తున్న మున్సిపల్ వార్డు అధికారులు

*నేరేడుచర్ల మార్చి 3 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో సోమవారంవార్డు అధికారులు పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ యడవల్లిఅశోక్ రెడ్డి ఆదేశాల మేరకు 120 మైక్రాన్ ల మందం కంటే తక్కువగా ఉన్న , సింగిల్ యూస్ కవర్లను పట్టుకొని పలువురు దుకాణదారులకు జరిమానాలు విధించారు. మరోసారి విక్రయించినా ఉపయోగించినా దుకాణం లైసెన్సు రద్దు తో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పౌల్ట్రీ రంగం నిర్వాహకులను ప్రభుత్వం ఆదుకోవాలి

**పౌల్ట్రీ రంగం నిర్వాహకులను ప్రభుత్వం ఆదుకోవాలి..**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్**

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 3, ప్రభాతవార్త::*



పౌల్ట్రీ రంగం నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పదేళ్లకు ఒకసారి పౌల్ట్రీ రంగం అతలా కుతలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రంగాన్ని వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించా లని డిమాండ్ చేశారు. బర్డ్ ఫ్లూ పేరుతో లక్షలాది కోళ్లు మృతి చెందుతు ఉండడం వల్ల పౌల్ట్రీ రంగాన్ని ఏర్పాటు చేసుకున్న రైతాంగ నిర్వాహకులు తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. సన్న చిన్న కారు రైతులే పౌల్ట్రీ ని ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారని, అటువంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవా లని డిమాండ్ చేశారు. బర్డ్స్ ఫ్లూ వల్లన నష్టపోయిన రైతన్నల కు నష్టపరిహార సర్వే చేసి ఆర్థిక సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు జక్కుల రమేష్, జక్కుల రమణ మహేష్ పాల్గొన్నారు.

## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

**- హుజూర్‌నగర్‌లో 2 పరీక్ష కేంద్రాలు**

**- పరీక్ష రాయనున్న 468 మంది జూనియర్, 433 సీనియర్ విద్యార్థులు**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 3 ప్రభాతవార్త*





మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న నేపథ్ యంలో నియోజకవర్గకేంద్రమైన హుజూర్‌నగర్‌లో ఇంటర్ పరీక్షల కోసం 2 పరీక్ష కేంద్రా లను ఇంటర్ అధికారులు ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్ పట్టణంలో గల 2 పరీక్ష కేంద్రాలైన ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రియదర్శినీ జూనియర్ కళాశాలలో మొత్తంగా జూనియర్ ఇంటర్ పరీక్షలకు 468 మంది, సీనియర్ ఇంటర్ పరీక్షలకు 433 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ సందర్భంగా ఈ రెండు పరీక్షాకేంద్రాల్లో ఇప్పటికే పరీక్షల నిర్వహణ కోసం సంబంధిత అధిరారులు అన్ని ఏర్పాట్లు పూరి్త చేశారు. ఈనెల 5 నుంచి 24 వరకు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు, ఈనెల 6 నుంచి 25 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9గం,ల నుంచి మధ్యాహ్నాం 12గం.ల వరకు నిర్వహి ంచనున్నారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్ష కేం ద్రానికి చీఫ్ సూపరిండెంట్‌గా బ్రహ్మచారి, డిపార్ట్‌మెంటల్ అధికారిగా

సునీత, అలాగే ప్రియదర్శినీ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్‌గా ప్రణతి, డిపార్ట్‌మెంటల్ అధికారిగా పానుగంటి రాజేష్‌లు వ్యవహ రిస్తారు.

# హుజూర్ నగర్ వార్త

## ట్రాక్టర్ బహుమతిని దక్కించుకున్న నంద్యాల ఎద్దులు

*మేళ్లచెరువు మార్చి 3 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయప్రాంగణంలో సోమవారం జరిగిన పెద్ద సైజు ఎద్దుల పందెములలో నంద్యాలకు చెం దిన బోరెడ్డి కేశవరెడ్డి ఒక ఎద్దు, సుంకి సురేందర్‌రెడ్డి ఒక ఎద్దు ఈ రెండు ఎద్దులజత ప్రథమ బహుమతి ట్రాక్టర్‌ను దక్కించుకున్నాయి. మహిళ కబడ్డీలో చిత్తూరు మహిళ కబడ్డీ జట్టు రూ. లక్ష నగదు బహుమతిని దక్కించుకున్నాయి. ఈ బహుమతులను అందజేసే కార్యక్రమంలో ఆలయ పెద్దలు, గ్రామపెద్దలు, అధికారులు, ధర్మ కర్తలు, జాతర కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శివపార్వతుల పవళింపు సేవా మహోత్సవం

*మేళ్లచెరువు మార్చి 3 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో సోమవారం డోలోత్సవం, పవళింపు సేవా మహోత్సవం కన్నులపండువగా సాగింది. శివపార్వతులను అన్ని రకాల పూలతో అలంకరించి ఉయ్యాల ఉత్సవమును ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు ముక్తకంఠంతో దైవనామ స్మరణ భజనలు, ఉయ్యాల పాటలు, కీర్తనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష ధర్మకర్తలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి నూతన కార్యవర్గం

*చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త*



గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షునిగా గ్యార కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా పాశం రామరాజు, ప్రధాన కార్యదర్శిగా బడుగు బాలరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులుగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, ఎరుకలి మల్లేశంగౌడ్, వెంకటేశ్వర్లు, దొడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివాలయంలో కొనసాగుతున్న పూజలు

## భారీ సంఖ్యలో తరలివస్తున్న భక్తజనులు

*గుండాల, మార్చి 3 ప్రభాతవార్త*

మండలంలోని వెల్మజాల గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శివాలయంలో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి .ఈ పూజా కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మోత్కూరు, గుండాల, ఆత్మకూరు, లింగాల గణపురం ,దేవరుప్పుల ,ఆలేరు మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడంతోపాటు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పండగ వాతావరణం లో గ్రామంలో ప్రతి ఇంట్లో సందడి కనిపిస్తుంది. కొత్త అల్లుళ్లను ,బిడ్డలను పిలిపించుకొని పూజా కార్యక్రమంలో పాలుపంచుకునేలా గ్రామస్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. సోమవారం శ్రీ మహాగణపతి పూజ ,యాగశాల ప్రదక్షిణం,కాల పూజ ,మండపా దిష్టిత దేవతా పూజ ,అవివాహిత దేవత, వేద పారాయణం ,కుంభాభిషేకం, శంభు లింగేశ్వర స్వామి శాంతి కళ్యాణం నిర్వహించారు. కంచి పీఠాధిపతి ఆస్థాన సిద్ధాంతి ఎల్ .విజయ సుబ్రహ్మణ్యం శర్మ సారథ్యంలో శంభు లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. భక్తులకు వెలమజాల శేషగిరిరావు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు .కార్యక్రమ పర్యవేక్షణ నిర్వాహకులు దాసవల్లి దేవి సుబ్రహ్మణ్యం ప్రసాద్ సారథ్యంలో శబులింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తో పాటు ఇతర ప్రజాప్రతినిదులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో అన్నదానం

*బీబీనగర్, మార్చి 3 ప్రభాతవార్త:*



మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన దివంగత బరోడా మధు మిత్రులు సోమవారం వలిగొండ మండలం కేంద్రంలోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో దివంగత బరోడా మధు జయంతి సందర్భంగా తోటి మిత్రులు 150 మంది అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానం నిర్వహించడం పట్ల అమ్మానాన్న అనాధ ఆశ్రమం నిర్వాహకులు గిల్లు గిరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు ముళ్ళ భాస్కర్ ముదిరాజ్, పెంట బోయిన మహేందర్, పెంట బోయిన కార్తీక్, పెంట బోయిన సాయికుమార్, బొబ్బిలి విజయకుమార్ భాష బోయిన భాస్కర్, కల్వల కనకరాజు,జింక సాయి,తోట హరికృష్ణ,మండల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పీ ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 3 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల పరిషత్ కార్యాలయాన్ని సోమవారం జెడ్పీ ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో 2022-23, 2023-24 సం.రానికి చెందిన కార్యాలయ రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యమ్రకంలో ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, కె.నర్సింహారావు, కె.శ్రీనివాస్‌రెడ్డి, కె.నాగరాజు, పి.సిద్ధార్థ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు వాట్సప్ కి స్పందించి ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం ) మార్చి 03 ప్రభాతవార్త:*



మండలంలోని రహింఖాన్ పేట గ్రామానికి చెందిన అన్నదమ్ములు గూడూరు చంద్రశేఖర్, గూడూరు మత్స్యగిరి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ గ్రామ యువత "మన ఊరు వాట్సప్" వేదిక గ్రూప్ ద్వారా సమాచారం అందించారు. స్పందించిన దాతలు తమకు తోచిన సహాయం చేయడంతో మొత్తం రూ.1,04000 వేల రూపాయలను సేకరించి బాధిత కుటుంబిని పరామర్శించి మృతుల కుటుంబాలకు సోమవారం ఆర్థిక సహాయని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కర్రె పరమేష్ ,మాజీ వార్డు మెంబర్ బండి నరేష్, మెరుగు మల్లేశం, జి.నర్సయ్య కప్పె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మందడి సత్తిరెడ్డి వర్ధంతి వేడుకలను జయప్రదం చేయండి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 3 ప్రభాతవార్త*



ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అమరుడైన మందడి సత్తిరెడ్డి అలియాస్ విక్రమన్న ఆశయ సాధన కోసం పాటుపడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్‌లు అన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు స్వర్గీయ సత్తిరెడ్డి 32వ వర్ధంతి వేడుకలను మార్చి 12న నిర్వహించేందుకు ఏర్పాట్లపై సోమవారం లచ్చమ్మగూడెంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గూడె అచ్చయ్య, బొడ్డు అబ్బయ్య, మందడి అమరేందర్‌రెడ్డి, గండికోట సత్తయ్య, మానుపాటి యాదగిరి, గౌని అంజయ్య, గూడె సత్తమ్మ, గండికోట లక్ష్మీ తదితరులుపాల్గొన్నారు.

## భువనగిరి వార్త



## దేశ భవిష్యత్తు కోసం యువతరం ముందుండాలి

*రామన్నపేట, మార్చి 3 ప్రభాతవార్త*



దేశ భవిష్యత్తు కోసం నేటి యువతరం ముందంజలో ఉండాలని శ్రీ హిందూ కళాశాల వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ వనకంటి భాస్కరరావు పిలుపునిచ్చారు. సోమవారం కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీ హిందూ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు జీవితములో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీదేవి, చేపూరి సతీష్ కుమార్ దేవేందర్ రావు లింగస్వామి శ్రీశైలం జర్నలిజం ఫ్యాకల్టీ డాక్టర్ తిరుపతి రిజ్వాన ఉదయశ్రీ శ్వేత సయ్యద్ సునీల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల రాజిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం) మార్చి 03 ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన పిఏసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి సోదరుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లాల రాజిరెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పరామర్శించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎల్లంల సంజీవ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహాచారి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకోల హన్మంతు,పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకులు గద్దం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు సైన్సే ప్రధానం

*మోత్కూర్ మార్చి 3 ప్రభాతవార్త:*

మానవ మనుగడ కు జీవితానికి సైన్స్ ఏ ప్రధాన కారణమని ఉదయం నుండి రాత్రి పడుకునే వరకు ప్రతిక్షణం జీవితాన్ని సైన్స్ ప్రభావితం చేస్తుందని విజ్ఞాన దర్శిని చైర్మన్ టి రమేష్ అన్నారు సోమవారం మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ సంబరాలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనను తాను ప్రశ్నించుకోవాలని ప్రశ్న నుండే కొత్త ఆలోచనలు ఉద్భవిస్తాయని వాటినుండి నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని అన్నారు. మనం చూసే ప్రతి దానిలో ప్రత్యేకతను చూడాలని అప్పుడే భావి సైంటిస్టులుగా మీరు ఎదుగుతారని అన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని కొత్త కోణంలో ఆలోచించాలని తెలుసుకోవాలని కుతూహలాన్ని అలవర్చుకోవాలని కోరారు. తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటే కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని అన్నారు



# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



దేవాలయాల్లో ఎన్ని దేవతామూర్తులను ప్రతిష్టించిన ధ్వజస్తంభం లేకపోతే దానికి ప్రాముఖ్యత ఉండదని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతన జీవద్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుదేశించి అనుగ్రహ భాషణ ము చేశారు. మనం ఒక్కరమే భగవాన్ నామ స్మరణ ఏకమే కాకుండా పదిమందితో నామస్మరణ చేయించిన రోజునే హిందూ ధర్మాన్ని కాపాడుకోగలుగుతామని తెలిపారు. భగవంతుడు తన శక్తినంత ధ్వజంలో లీనం చేస్తాడని అందుకే ధ్వజస్తంబాన్ని పూజించన తరువాతనే భగవంతుని దర్శించుకోవాలన్నారు. భగవంతుడు మానవ రూపంలో అవతరించిన మొదటి అవతారం వరాహ అవతారం అని, వరాహుడు భూమి నుంచి చీల్చుకొని వచ్చినందున ధ్వజస్తంభమును భూమిలో నిలబెడతామన్నారు. నరసింహస్వామి తన భక్తునికి స్తంభాన్ని చీల్చుకొని వచ్చి దర్శనమిచ్చాడని అందుకే ధ్వజస్తంభం విష్ణుమూర్తితో సమానమన్నారు. రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఉదయం 10 గంటల ఐదు నిమిషములకు స్వామి యంత్ర ప్రతిష్ట నిర్వహించారు. వేద పండితులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ పునర ప్రతిష్ట సందర్భంగా బింబస్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజలు కళాన్యాసం, కళా హోమం, దృష్టి దేని దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహాధాశిర్వచనం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతి కళ్యాణ ము నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ధ్వజస్తంభన ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా , స్వామి జీపిఏ మాజీ పోలీసు అధికారి పానుగంటి చంద్రమోళి,దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రజా సేవే లక్ష్యం యంగా మారియా ఆశ ఫౌండేషన్

.నాగారం మార్చి 03 ప్రభాతవా



ప్రజా సేవే లక్షయంగా మరియా ఆశా ఫౌండేషన్ స్థాపించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరాల ప్రవీణ్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పేరాల సునీత శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో పదిహేను మంది డప్పు కళాకారులకు పదివేల విలువచేసే డప్పులను మరియా ఆశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేసి గ్రామంలో సేవలందించి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన పేరాల మరియమ్మ జ్ఞాపకార్ధంగా మరియా ఆశ ఫౌండేషన్ స్థాపించినట్లు ఆయన తెలిపారు. ప్రజాసేవే ఊపిరిగా జీవించిన ఆమె ఆశయ సాధన కోసమే ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ప్రజాసేవ చేసేందుకు మరియా ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుముందు అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరాల ఈశ్వర్ రాష్ట్ర కోశాధికారి పేరాల వీరేష్ మరియు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ ఐదు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

నూతనకల్.. మార్చి 03 ప్రభాత వార్త.



మండల పరిధిలోని మిషన్ భగీరథ 20 ఎం ఎల్ డి శిల్పకుంట్ల ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ కి గత ఐదు నెలల నుండి యాజమాన్యం వేతనాలు చెల్లించకుండా పనిచేయుచుకుంటున్నాయని, దీనితో దుర్భరమైన పని పరిస్థితులను, జీవితాలను ఎదుర్కొంటున్నామని తక్షణమే పెండింగ్ వేతనాలను చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు) అధ్యక్ష కార్యదర్శులు లంజపల్లి రమేష్, బత్తుల హరి కృష్ణ కంపెనీ ఇంజనీర్ కు వినతి పత్రం సోమవారం అందజేశారు అనంతరం ప్లాంట్ మెయిన్ గేట్ ముందు కార్మికులు నిరసన వ్యక్తం చేసి మేనేజ్మెంట్కు సమస్యలతో కూడిన మెమొరాడంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ధర్నా చేసిన సమయంలో వేతనాలు చెల్లిస్తామని కోత విధించిన వేతనాలు కూడా వర్కర్ల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని చెప్పి ఐదు నెలలు దాటిన తిరిగి అదే విధానం కొనసాగుతున్నదని యూనియన్ నాయకులు వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల ఉద్యోగుల భద్రత గురించి,వేతనాల పెంపుదల గురించి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఐ హెచ్ పి యాజమాన్యం కార్మికుల పక్షాన ఆలోచన చేసి సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉప్పలయ్య, గోపాల్ ,రామకృష్ణ, రాజు రాము, సైదులు, లక్ష్మణ్ రవీందర్ రెడ్డి ఉప్పలయ్య శ్రీకాంత్ సైదులు ఉదయ్ శేఖర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# దశ దినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నాగారం మార్చి 03 ప్రభాతవా

న్గాగారం మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నమరెడ్డి రవీందర్ రెడ్డి తండ్రి పిన్నమరెడ్డి రాఘవరెడ్డి ఇటీవల మరణించగా సోమవారం దశదినకర్మకు మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దశది నకర్మకు హాజరైన వారిలో పసుపులేటి వెంకట్ రెడ్డి ఎలమకంటి సోమయ్య బండగోర్ల జనార్ధన్ పానుగంటి నరసింహారెడ్డి ఈదుల రమేష్ చంద్ర బొజ్జ బిక్షం నాతి వెంకన్న యాదగిరి బోయిని లింగమల్లు నరేష్ ఉన్నారు.

# ప్రాథమిక దశలో వినికిడి సమస్య నిర్మూలించాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



ప్రాథమిక దశలోనే వినికిడి సమస్యను గుర్తించి వైద్య పరీక్షల తో సమస్యను నిర్మూలించుకోవాలని ఆడియాలజిస్ట్ డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయల్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్ లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు పిల్లల్లో వినికిడి సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని వాటిని మొదటి దశలోనే గుర్తించేలా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వినికిడి సమస్యను పరిష్కరించేందుకు రాయల్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేట్ హాస్పిటలకు దీటుగా మా వద్ద తక్కువ ఖర్చులో వినికిడి పరీక్షలు నిర్వహించి చెవి మిషన్లు స్పీచ్ థెరపీ ..న్యూ బర్న్ స్కానింగ్, బ్యాటరీస్ వంటి సేవలను అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

మోతె..మార్చి3 ప్రభాతవార్త

.మండలంలోని అన్నారిగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఉన్నం సత్యనారాయణ రావు నామవరం, రావిపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, కంపాస్ బాక్స్ లు, పెన్నులు, పెన్సిల్స్ సోమవారం పంపిణీ చేశారు. మండలం లో పదవ తరగతి లో ప్రధమ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేస్తానని ప్రకటించారు. విశ్రాంతి ఉపాధ్యాయుని పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పోటు మోహనరావు, వెంకటేశ్వర రావు, ప్రధానోపాధ్యాయులు బి ఎల్ ఎన్ చారి, రాంరెడ్డి ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ ఈనెల చివరి వరకు పూర్తి చేసుకోవాలి

తిరుమలగిరి మార్చి 3 ప్రభాసవార్త.



ఎల్. ఆర్. ఎస్. దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీ, రుసుము చెల్లించండి రిబేట్ పొందండి. మున్సిపాలిటీ కమీషనర్ యాదగిరి. తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రాంత ప్రజలకు ఎల్. ఆర్. ఎస్ పథకం క్రింద ఫీజు రూ. 1000 చెల్లించిన వారు తమ యొక్క డాక్యుమెంట్లను తీసుకొని మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో వెంటనే సంప్రదించి ఫీజు చెల్లించి మీ ప్లాట్ ను రెగ్యులరైజేషన్ చేసుకోగలరు. ఆయన కోరారు. ఇట్టి ఫీజు పై 25 రాయితీ ప్రభుత్వం కల్పించినందున వెంటనే మీ ప్లాట్ ను రెగ్యులరైజేషన్ చేసుకోగలరు. ఆయన చెప్పారు. ఇట్టి అవకాశం ఈనెల 31 వరకు మాత్రమేనని ఈ అవకాశాన్ని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# నిబంధనలు పాటించాలి

## సీఐ ప్రభాకర్ రెడ్డి

బీబీనగర్, మార్చి 3 ప్రభాతవార్త:

వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని అలా పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం రాత్రి పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠినంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై లుఎన్. రమేష్, అమర్ సింగ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించండి

*కారేపల్లి మార్చి 3 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి 38 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో నూతన భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఎమ్మార్వో సంపత్ కుమార్ కు వినతి పత్రాన్ని బిజెపి నాయకులు తురక నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా తురక నారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం గత 50 సంవత్సరాలుగా గ్రంథాలయానికి సంబంధించిన భవనంలోనే కొనసాగుతుందన్నారు ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీల కార్యాలయ భవనాలకు నిధులు



మంజూరు చేసి ఏర్పాటు చేస్తుంటే కారేపల్లి లో మాత్రం అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు..మండల కేంద్రంలోని 2 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా 38 సర్వేనంబర్లో ఉన్న ఖాళీ స్థలాన్ని సద్వినియోగం చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు ఇప్పటికే మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. అదేవిధంగా బీసీ విద్యార్థుల వసతి గృహం, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, ఐసీడీఎస్ కార్యాలయాలు కిరాయి భవనాలలో కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ భూమి నిరుపయోగంగా ఉందని తెలుపుతూ ప్రజల సౌకర్యం కోసం అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# మైదాన ప్రాంత ఉద్యమానికి నాంది పలికిన రవన్న

## 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

*కారేపల్లి మార్చి 3 ప్రభాతవార్త*



మైదాన ప్రాంత ఉద్యమానికి నాంది పలికిన రాయల సుభాష్ చంద్రబోస్ ప్రజల మదిలో చిరస్థాయిగా ఉంటాడని మాస్ లైన్ రాసిన నాయకులు ఆవుల అశోక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం 9వ వర్ధంతి మహాసభకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల మార్చి 9వ తేదీన ఖమ్మంలో జరిగే తొమ్మిదవ రవన్న వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా,ఆ తర్వాత న్యూడెమొక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని ఆయన తెలిపారు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడని ఖమ్మం,వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించాలని తెలిపారు. ఆనాడు పార్టీ తనకు అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళాల రక్షణకు, వాటిని నిలబెట్టుటకు శత్రుదాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని, నిలబెట్టడానికి కృషి చేశాడన్నారు.మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రకృషి చేశాడని ఆయన తెలిపారు. 1970,72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలోకి వెళ్ళాడని, 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురై అమరుడయ్యాడని ఆయన తెలిపారు. వర్ధంతి సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన కార్యదర్శి టీ ఝాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ డివిజన్ నాయకులు గూగులోత్ తేజ నాయక్ ఎన్వి రాకేష్ మండల నాయకులు ధారావత్ సక్రు పుల్లకాని సత్తిరెడ్డి బాలు పాల్గొన్నారు.

# నాగయ్య మృతి పార్టీకి తీరని లోటు

*.కారేపల్లి,మార్చ్ 03 ప్రభాతవార్త*

చీమలపాడు ప్రాంతంలో సిపిఎం పార్టీకి అండగా నిస్వార్థ సేవలు అందించిన కామ్రేడ్ ఎరిపోతు నాగయ్య మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం కొనియాడారు. సిపిఎం సీనియర్ పార్టీ సభ్యులు ఎరిపోతు నాగయ్య అనారోగ్యంతో అకాల మృతి చెందడంతో నాగయ్యకు పూలమాలలతో,భౌతిక కాయంపై జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ..హమాలీ యూనియన్ కట్టి ఎంతో మందికి ఉపాధి చూపించి కార్మికులకు అండగా నిలిచారని అదే సందర్భంలో ప్రజలు ఎదుర్కొంటున్న పోడు,గిరిజన గిరిజనేతర సమస్యలు



పరిష్కారానికై అనునిత్యం పరితపించారని అన్నారు.దాడులు జరిపినప్పటికీ ముందుండి ఎదుర్కోవడంలో ఏరిపోతు నాగయ్య కృషి మరువలేనిదని కడవరకు పార్టీని కాపాడడంలో జీవితాంతం పోరాడిన వ్యక్తిని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గీ కృష్ణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావులతోపాటు సీనియర్ నాయకులు ఎరిపోతు భద్రయ్య,నాగయ్య,మన్నెం బ్రహ్మయ్య, రాజబంటి పుల్లయ్య,కరపటీ సీతారామయ్య, పోతురాజు చందర్రావు,పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి,అజ్మీర శోభన్, వల్లబోయిన కొండలరావు,పాటి రంగయ్య,భారత లక్ష్మి,శాఖ కార్యదర్శిలు బానోత్ కిషన్ రేమల్లె వీరస్వామి,రేమల్ల బాబు,రాచర్ల రణధీర్,సురభి నరేష్, షేర్ లలితమ్మ,మాచర్ల రమేష్,షేర్ వెంకటేశ్వర్లు,బానోతు మంగీలాల్,కొండం వెంకటేశ్వర్లు,ఎరిపోతు రాఘవులు,హనుమంతు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ



పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు



సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరెంట్ ధారా ప్రసాద్, తాసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఐ పవర్ కమిటీ సభ్యురాలుగా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్

*కారేపల్లి మార్చి03 ప్రభాతవార్త*



ఇంటర్ పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లాలో ఏర్పాటుచేసిన ఐపవర్ కమిటీకి కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి ని సభ్యురాలుగా నియమించారు జిల్లావ్యాప్తంగా మార్చి ఐదో తారీకు నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆధ్వర్యంలో కమిటీని నియమించారు.ఈ కమిటీకి కారేపల్లి ప్రభుత్వ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ ని నియమించారు.కాగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలకు అనుసరించాల్సిన విధి విధానాలను నిర్ణయించడానికి,ఈ హైపవర్ కమిటీ ప్రభుత్వానికి తగు సూచనలు సలహాలను అందిస్తుందనీ అన్నారు.

# ఆన్లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

## - విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణ

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 3 - ప్రభాతవార్త:*

ఆన్లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ... ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో భాగంగా వివిధ రకాల రిపోర్టులు ఉంటాయని, అవి ప్రస్తుత యాప్ లో ఒకేసారి జనరేట్ అయ్యే విధంగా లేవని, నెలవారి సంగ్రహక రిపోర్టు ఆధారంగా బిల్లులు వాటికవే జనరేట్ అయ్యే విధంగా ప్రత్యేక ప్యాకేజీ మధ్యాహ్న భోజన పథకం యాప్ ను మెరుగుపరచాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం యాప్ ద్వారా రోజు వారి కచ్చితంగా హాజరు పాఠశాల స్థాయిలో ఆన్లైన్ లో ఇవ్వవలసి ఉన్నందున దానికి ఆయా పాఠశాలల ఏఎంలు యాప్ లో విద్యార్థులకు ఖచ్చితమైన హాజరు వివరాలను నమోదు చేయాలని దానిని నెలవారి రిపోర్ట్ ను ఎంఈఓ ఆన్లైన్ లో ధ్రువీకరించడం ద్వారా మధ్యాహ్నం భోజన పథకం బిల్లులు ఆన్లైన్లోనే జనరేట్ అయ్యేలా యాప్ ను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. దానికి గాను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సంతృప్తి వ్యక్తం పరిచి యాప్ రూపొందించే దిశలో కృషి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్, ఎఫ్ఓ శ్రీనివాసరావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు ఆలయమునకు రూ.39 లక్షల 54వేల 127లు జాతర రాబడి

- కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి

మేళ్లచెరువు మార్చి 3 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం కానుకల హుండీ లెక్కింపు జరిగింది. హుండీల ద్వారా రూ.8లక్ష

ల 79 వేల 634లు కానుకలు వచ్చాయి. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ తిరునాళ్ల జాతర ద్వారా వివిధ రూపాలలో దేవాలయమునకు రూ.39 లక్షల 54వేల 127 లు రాబడి వచ్చిందని తెలిపారు. కొబ్బరికాయల పాటద్వారా రూ.2 లక్షల 80 వేలు, లడ్డు ప్రసాదంపాట ద్వారా రూ.3 లక్షల 35 వేలు, కొబ్బరిచిప్పల పాట ద్వారా రూ.38 వేలు, తైబజార్ దుకాణముల ద్వారా రూ.10 లక్షల 85వేల 510లు, రూ.200ల దర్శనం టికెట్ ద్వారా రూ.3 లక్షల 85వేల 600లు, రూ.100ల దర్శనం టికె క్ట్ ద్వారా రూ.4 లక్షల 77వేల 700లు, రూ.20ల దర్శనం టికె క్ట్ ద్వారా రూ.4లక్షల6 వేల 900లు, కళ్యాణ కట్నాల ద్వారా రూ.3,054లు, విరాళముల ద్వారా రూ.5 వేలు, అన్న ప్రసాదమునకు విరాళాల ద్వారా రూ.14 వేల 962లురాబడి వచ్చింద ని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డితోపాటు ధర్మకర్తలు,వేదపండితులు,అర్చకులు,జాతర కమిటీల సభ్యులు,వివిధ శాఖల అధికా రులు,గ్రామపెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

### తాగునీటికి కటకట వార్తా కథనానికి స్పందించి విరాళం ప్రకటించిన ఎగమాటి రాంరెడ్డి

మోత్కూర్ మార్చి 3 ప్రభాతవార్త

వేసవికాలం ఆరంభంలోనే తాగునీటికి కటకట లాడుతు అభివృద్ధి కి నోచుకోని గ్రామాలు అనే కథనం రాసిన వార్తాపత్రిక స్పందించిన ప్రముఖ వ్యాపారవేత్త మానవతావాది ఎగ్ మాటి రామిరెడ్డి స్పందించి సోమవారం కొండాపురం గ్రామస్తులను కలిసి వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటుకు తక్షణ సహాయం కింద 50 వేల రూపాయల చెక్కును అందజేశారు ఎగమాటి రాంరెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న దృశ్యాన్ని వార్తాపత్రిక ద్వారా తెలుసుకొని సహాయం అందించినట్లు ఆయన తెలిపారు మానవత దృక్పథంతో తన వంతు సహాయ సహకారాలు అందించిన ఎగమాటి రామిరెడ్డికి కొండాపురం గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు గ్రామ ప్రజలు అందుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి సోమిరెడ్డికి గ్రామ తలరాతలు మార్చని పాలకులు కథనానికి ప్రచురించిన వార్త పత్రికకు కొండాపురం గ్రామ ప్రజలు మహిళలు అభినందనలు తెలిపారు గత కొద్దిరోజుల క్రితమే రిటైర్డ్ ఎంఈఓ మాజీ ఎంపీటీసీ భర్త మన్నే అంజయ్య గ్రామస్తులకు వాటర్ ఫిల్టర్ ఏర్పాటు కోసం 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు దాతల సహకారం అందించడం అభినందనీయమని మా గ్రామం తరపున వారికి అండగా ఉంటామని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమం లోఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పైళ్ల నర్సి రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త బిట్ల బాబు, టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, నీల వెంకటేష్, బీసు శ్రీనివాస్, బీసు రవి,మన్నే వెంకటేష్ (శాంతి) బీసు ప్రశాంత్,మన్నే సత్యనారాయణ, బండారు నవీన్ తదితరులు పాల్గొన్నారు

## గోపమ్మకు నివాళులు

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 3

మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన మల్లెబోయిన రామలింగం తల్లి గోపమ్మ సోమవారం అకాల మరణం చెందారు.మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:



మండల పరిధిలోని మామిళ్ళ గూడెం( పెద్దరావుపల్లి) చెందిన ముచ్చపోతుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ జెవైజి ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యషీల్ గౌడ్ వారి సహకారం తో యషీల్ యువసేన చుక్క వంశీకృష్ణ మాజి వార్డ్ సభ్యులు చేతులు మీదుగా మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు,అనంతరం వారి పిల్లల చదువుల కొరకు భవిష్యత్తులో తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.వారితోపాటు మృతుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు యశిల్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలు అన్ని రంగాల్లో ముందుండాలి

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 3



మాదిగలు సమాజంలోని అన్ని రంగాల్లో ముందుండాలని, అందుకు అవసరమైన హక్కులను పోరాడి గెలవాలని పిలుపునిచ్చి మహాత్మా జ్యోతిరావు ఫూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జవహర్ లాల్ నెహ్రూ లు అందించిన సామాజిక న్యాయ స్ఫూర్తిని గుర్తు చేశారు ఉస్మానియా యూనివర్సిటీ పి హెచ్ డి విద్యార్థి నాయకత్వ బృందం.సోమవారం మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామాన్ని సందర్శించిన బృందం అక్కడి ప్రజలు ముఖ్యంగా యువతతో మాట్లాడారు. ప్రభుత్వంలో మాదిగల యొక్క సామాజిక ఆర్థిక అభివృద్ధి పాత్ర గురించి చర్చించారు, అదేవిధంగా మాదిగలకు రాజకీయాల్లో దక్కాల్సిన అవకాశాలు వాటా గురించి కూడా చర్చించారు.కార్యక్రమంలో వలిగొండ నరసింహ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు,కొమ్ము శేఖర్ ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి,పేర్ల బాలు కాంగ్రెస్ నాయకుడు,మాజీ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు, జంగిలి దర్శన్ డి బి ఎస్ ఏ రాష్ట్ర కోఆర్డినేటర్,డాక్టర్ గాదె వంశీధర్,మేడి వాసు దేవ్ బీఎస్పీ జిల్లా కోశాధికారి, గాదె శశిధర్,గాదె పృధ్వీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు విరాళాల సేకరణ

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 3

నార్కట్ పల్లి మండల కేంద్రంలో పూన:నిర్మిస్తున్న 5 " గ్రామ దేవతల ఆలయాల" నిర్మాణమునకు విరాళాల కొరకు "జిందాల్ కంపెనీ" అసిస్టెంట్ మేనేజర్‌ను సోమవారం ఆలయ కమిటి సభ్లుయు మర్యాదపూర్వకంగా కలుసుకుని తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి పట్టణానికి చెందిన పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక తరలింపుదారులను వల వేసి పట్టుకున్న అధికారులు

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 3



అక్రమ ఇసుక తరలింపు దారులను సిబ్బందితో కూడి వల వేసి పట్టుకున్నారు నార్కట్‌పల్లి రెవెన్యూ సిబ్బంది.రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అమ్మనబోలులో మూసి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఆ గ్రామ శివారులోని మూసి వాగు వద్ద రెవెన్యూ సిబ్బంది స్థానిక ఏఆర్ఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.అదే సమయంలో ఘటన స్థలం వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని ట్రాక్టర్ డ్రైవర్ల నుంచి తాళం చేతులు తీసుకున్నారు.వారి వివరాలను అడిగి తెలుసుకోడానికి ప్రయత్నించినా ఎటువంటి సమాచారాన్ని అందించకపోవడంతో ట్రాక్టర్లను, డ్రైవర్లను నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ తరలించడానికి స్థానిక ఎస్సైకి సమాచారం అందజేశారు.అదే విధంగా ఇంకూమయినా ట్రాక్టర్లు దొరుకుతాయని రెవెన్యూ సిబ్బంది కొంత దూరం వెళ్ళివచ్చేలోగా అక్రమార్కులు ట్రాక్టర్లను తీసుకొని పరారయ్యారు. రెవెన్యూ సిబ్బంది ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ల డ్రైవర్లనుండి స్వాధనం చేసుకున్న సెల్‌ఫోన్లను పోలీసులకు అందజేశారు.కాగా పోలీసులు వచ్చేలోపు ట్రాక్టర్లను అక్కడి నుండి తీసుకువెళ్ళడం వల్ల వాటిని పట్టుకోలేకపోయారు.ఇక మీదట మళ్ళ ఇటువంటి చర్యలకు పాల్పడితే మాత్రం రుకోమని అధికారులు హెచ్చరించారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడ ప్రాంగణాల అభివృద్ధి

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త



మార్చి 3మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నట్లు ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయంలో గల 2160 స్క్వేర్ మీటర్ల ఇండోర్ స్టేడియం ఫ్లోరింగ్ ,400 మీటర్ల ఎనిమిది లేనుట్రాక్‌ను సింథటిక్ ట్రాక్ గా మార్చేందుకు ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్ సంస్థతో ఒప్పందం చేసినట్లు తెలిపారు.ఈ అధునాతన సింథటిక్ ట్రాక్ తో ఇండోర్ స్టేడియంలో వాలీబాల్, బాస్కెట్ బాల్, షటిల్, కబడ్డీ వంటి వివిధ రకాల క్రీడా అంశాలపై విద్యార్థులకు ట్రైనింగ్ కు అవకాశం ఉంటుందన్నారు. ఉపకులపతి కార్యాలయం వేదికగా జరిగిన ఒప్పంద పత్రాల మార్పిడి అనంతరం ఈపిఐ ప్రతినిధులు నారాయన్ నాయక్, మాట్లాడుతూ రాబోవు విద్యా సంవత్సరంలో ఈ అధునాతన క్రీడా ప్రాంగణాలు విద్యార్థులకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డా.హరీష్ కుమార్, ఆచార్య ఆకుల రవి,స్పెషల్ ఆఫీసర్ ఆచార్య సోమలింగం,ఈ పి ఐ,ఏజీఎం,డీజీఎం,యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ, కోఆర్డినేటర్, జాయింట్ సెక్రటరీలు డా మురళి, డా శ్రీనివాసరెడ్డి, డా చింత శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

**రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి**

**ప్రజా సమస్యలపై నిరంతర పోరు ఎస్ ఎల్ బి సి**

**కార్మికుల ప్రమాదానికి గత ప్రభుత్వమే కారణం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*






కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో రైల్వే కోచ్ లకు నిధులుకేటాయించలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు పదివేల కోట్లు, ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. నిరుద్యోగ యువతకు బడ్జెట్ లో మొండి చేయి చూపారని అన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం బడ్జెట్ ను పునర్సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగాకొనసాగించాలన్నారు. . ఈ ఘటనపై నిపుణులతో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. . సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ విస్తృతస్థాయి స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా సూర్యాపేటకు వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కొత్త బస్టాండ్ వద్ద స్వాగతం పలికి వందలాది మోటార్ సైకిల్ తో సూర్యాపేట పట్టణ ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రజాసంఘాలు, మరియు వివిధ మండల కమిటీలు జాన్ వెస్లీ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో మేళ్లచెరువులో స్టేడియం నిర్మాణం

### - కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌రెడ్డి

*మేళ్లచెరువు మార్చి 3 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి పవళింపు సేవలో, ఎద్దులపందెముల్లో, బహుమతుల ప్రదానోత్సవంలో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఉత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా జరగని విధంగా మేళ్లచెరువులో గొప్పస్థాయిలో ఎద్దుల పందెములు, కబడ్డీ పోటీలు జరుగుతున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎద్దుల పందెములకు, కబడ్డీ పోటీలకు భారీ స్థాయిలో నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయ సహకారములతో స్టేడియం నిర్మాణం చేయిస్తామని హర్ష ధ్వానాల మధ్య అన్నారు. సుమారు 6 లక్షలమంది పాల్గొన్న కళ్యాణ బ్రహ్మోత్సవ, తిరునాళ్ల జాతరలో అన్ని ఏర్పాట్లను సక్రమంగా గొప్పగా నిర్వహించి జాతర ను నూటికి నూరుపాళ్లు విజయవంతం చేసిన అధికారులకు, అన్ని శాఖలకు, దేవాలయ కమిటి ధర్మకర్తలకు, జాతర కమిటి సభ్యులకు, గ్రామపెద్దలకు, ఈ కార్యక్ర మాల్లో పాల్గొన్న ప్రతి ఒక రిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని అన్నారు. రాబోయే సంవత్సరంలో తిరునాళ్ల జాతర ఇంకా ఇంకా గొప్పగా జరగాలని శివ పార్వతులను ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,తహసిల్దార్ జో్యతి,సిఐరజితారెడ్డి,ఎస్ఐ పరమేష్,ఎంపిడివో ఖాజా అజ్గర్అలీ,ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,కాకునూరు భాస కర్‌రెడ్డి,పోశం వెంకటరెడ్డి,నర్సిరెడ్డి,వీరారెడ్డి,కొట్టె పద్మ సైదేశ్వ రరావు,చాగంరెడ్డి పద్మ గోవి ందరెడ్డి,గాయం గోపిరెడ్డి,శెట్టి రామచంద్రరావు,ఇరిగెల రామకృష్ణారెడ్డి,బోగాల కొండారెడ్డి,గజ్జల శంకర్‌రెడ్డి,ముడెం వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, వెంకట్రాంరెడ్డి,ఓరుగంటి నర్సిoహారావు,శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మతోపాటు ధర్మకర్తలు,జాతర కమిటీల సభ్యులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నా రు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మిర్యాలగూడ, మార్చి 3 ప్రభాతవార్త*





మిర్యాలగూడ మండలం యాదా ్రపల్లి హైస్కూల్‌లో 1999- 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. దూర ప్రాంతాలలో స్థిరపడిన వారంతా ఒకే చోట ఏకమై తమ పాత జ్ఞాపకాలనుమధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువ ులుబిక్షపతి, నాగార్జునరెడ్డి, కవిత, సుహాసినిలను పూలమాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అనందోత్సవాలమధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిచ్చమ్మ, పద్మ, వాణి, సంధ్య, ప్రణీత, సోములమ్మ, శ్రీదేవి, మట్టయ్య,టి.సైదులు, ఎం.సైదులు,నక్క ప్రసాద్, రవి, నాగేందర్, ప్రభాకర్, నాగయ్య, మహేష్, లక్ష్మణ్‌తదితరులు పాల్గొన్నారు.

## విజేత డిగ్రీ పీజి కళాశాలలో మెగా జాబ్ మేళా

### -ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ

*మిర్యాలగూడ, మార్చి 3 ప్రభాతవార్త*



విద్యతో పాటు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రతి ఏడాది జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు విజేత డిగ్రీ పీజి కళాశాల ప్రిన్సిపల్‌తెడ్ల ధనుంజయ అన్నారు. సోమవారం పట్టణంలోని కళాశాల ప్రాంగణంలో న్యూల్యాండ్ ఎంఎస్ఎన్ లేబరేటరి సంస్థ సౌజన్యంతోమెగా జాబ్ మేళా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మేళాకు 28మంది అభ్యర్థులు హాజరు కాగా రిటన్ టస్ట్ ఇంటర్వ్యూల అధారంగా11మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన వారికి సంస్థల ప్రతినిధులు మధుసూదన్, గణేష్‌లు నియామక పత్రాలు అందజేశారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు ధనుంజయ తెలిపారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందుస్తు చర్యలు చేపట్టాలి

*మిర్యాలగూడ, మార్చి 3 ప్రభాతవార్త*



ప్రస్తుతం ఎండలు విపరీతంగా కాస్తున్నాయని, భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, దీంతోతాగునీటి సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరిచి నీటితో నింపాలని సిపిఎంరాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో అయన విలేకర్లతో వట్లాడుతూ గ్రామాల్లో,మున్సిపాలిటీల్లో మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, ఇప్పటికే దూరపు ప్రాంతాలకు వెళ్లి గ్రామీణ ప్రజలు తాగునీటిని తెచ్చుకుంటున్నారని, మున్సిపాలిటీల్లో మంచినీరును కొనుగోలు చేస్తున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న తాగునీటి పైపులైన్ మరమ్మతులు వెంటనే చేపట్టాలని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్ల అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వార్డుల్లో దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని, ఏరోజుకారోజు పారిశుద్ధ్యాన్ని శుభ్రపరచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రంజాన్ నెల ఉపవాసాలు కొనసాగుతుందని ఉదయం, సాయంత్రం వేళలో మంచినీరు అందించడంతో పాటు విద్యుత్ సరఫరాకు అటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మూడావత్ రవినాయక్, వినోద్‌నాయక్, అయూబ్, అంజాద్, పాషా తదితరులు పాల్గొన్నారు.